# పుస్తకావిష్కరణ




డా॥ టి. వెంకటస్వామి (హైదరాబాద్) రాసిన Avatar Meher Baba's Garden of Divinity పుస్తకాన్ని ఇటీవల మెహెరాబాద్‌లో ట్రస్టు చైర్మన్ శ్రీ భావూ కల్చూరీ అవిష్కరించారు.

జూబ్లీహిల్సు సెంటర్ చిన్న ఎతైన రాతి కొండగుట్టపై వుంది. రెండు గడ్డిపరకలు మొలవని ప్రదేశమది. దక్కన్ పీఠభూమికి ప్రతీకగా వుండే ఈ రాతి ప్రాంతంలో – కోనసీమ పచ్చదనంతో నింపారు. ఇది డా॥ వెంకటస్వామి నిరంతర కృషికి నిదర్శనం. జూబ్లీ బాబా సెంటర్‌లోని పచ్చదనం విశేషాలతో కూడిన రంగుల ఫోటోలు– పలువురు బాబా ప్రేమికుల రచనలతో వున్న ఈ పుస్తకం వెల రూ.100/– ప్రాప్తిస్థానం . డా॥ టి. వెంకట స్వామి, 1–2–307, స్ట్రీట్ నెం.6, దోమల్‌గూడా, హైదరాబాద్ – 500 029.


Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/ RNP/789/2006-08, Dt.25-8-2006


# మెహెర్‌బాబా


అవతార్ మెహెర్ బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి : 7 సంచిక:10 హైదరాబాద్ డిసెంబర్ 2008 పేజీలు: 40

Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/–




# 40వ అమరతిథి

అవతార్ మెహెర్‌బాబా సమాధి దర్శన వార్షికోత్సవం- 40వ అమరతిథి 2009 జనవరి 30 ఉదయం 8 గం॥ నుండి ఫిబ్రవరి 1 మధ్యాహ్నం 12 గం॥ వరకు నిర్వహిస్తున్నట్లు చైర్మన్, అవతార్ మెహెర్‌బాబా ట్రస్ట్, అహ్మద్‌నగర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ మూడ్రోజులలో ఎగువ మెహెరాబాద్‌లో విశేషరీతిలో ప్రేమిక సమ్మేళనం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు

ప్రియతమ మెహెర్‌బాబా దర్శనం కోసం బాబా సమాధి దగ్గర ఎప్పటిలాగానే టోకెన్ పద్ధతిని కొనసాగిస్తున్నట్లు, యాత్రీకులు 2009 జనవరి 30 ఉదయం 8 గంటలకు ముందుగా రాకూడదని, అలాగే ఫిబ్రవరి 1, మధ్యాహ్నం 12 గంటలలోపు వారి గమ్యస్థానాలకు నేరుగా తిరిగి వెళ్ళాలని ఆయన కోరారు.

## వసతి

దిగువ మెహెరాబాద్‌లో వసతి సౌకర్యం కోరువారు ఒక్కొక్కరికి రు. 50/- మని ఆర్డర్ లేదా బ్యాంకు డ్రాఫ్టు ద్వారా - **అమరతిథి డొనేషన్స్, అవతార్ మెహెర్‌బాబా పి.పి.సి. ట్రస్ట్, పోస్ట్ బ్యాగ్ నెం. 31, కింగ్స్ రోడ్, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర - 414 001 - 2009 జనవరి 7 లోగా పంపవలసి వుంటుంది.**

బస ఏర్పాటుకై పంపే సమాచారంలో ఎంతమంది పురుషులు, స్త్రీలు హాజరవుతున్నారో స్పష్టంగా తెలియజేయాలి. 7 సంవత్సరాలలోపు పిల్లలకు డొనేషన్ పంపవలసిన పనిలేదు. ముందుగా వసతి ఏర్పాటు చేసుకోకుండా అమరతిథి రోజులలో నేరుగా వచ్చేవారు- ఎంక్వైరీ కౌంటర్ వద్ద ప్రతి ఒక్కరికి రు. 100/- డొనేషన్ రూపంలో చెల్లించవలసివుంటుంది.

పరుపులు కోరువారు ఒక్కొక్క పరుపుకు రు. 45/- చొప్పున **శ్రీ అశోక్ సేఠ్, కేరాఫ్ విలాస్ మండప్, శని చౌక్, జునా మంగళవార్ బజార్, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర - 414 001 మని ఆర్డర్ ద్వారా జనవరి 7వ తేదీలోగా పంపవలసింది.**

పింపల్‌గాంలోని మెహెరాజాద్‌కు జనవరి 26 నుండి ఫిబ్రవరి 4 వరకు యాత్రీకులను అనుమతించరు.

అహ్మద్‌నగర్ రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్ నుండి ప్రత్యేక బస్సులు జనవరి 30 ఉదయం 7 గంటలనుండి నడుపుతున్నట్లు ట్రస్ట్ ఒక ప్రకటనలో తెలిపింది.





## మెహెర్ సందేశం

అజ్ఞానంతో మానవుడు తనకు తనవారికి బాధలు కొని తెచ్చుకుంటాడు. అయినా నేనెందుకు బాధననుభవించాలి అని వింతగా ప్రశ్నిస్తాడు. బాధలకు ముఖ్యకారణం అసంతృప్తి. వారికి ఇంకా ఇంకా కావాలి. అత్యాశ, అహంకారం మూలంగా ప్రతీవ్యక్తి ఇతరుల సంతోషాన్ని హరించయినా తన సంతోషం కొరకు ప్రాకులాడతాడు. స్వార్థంతో తన సంతోషం కొరకు ఇతరులపట్ల నిర్దయగాను క్రూరంగాను ప్రవర్తిస్తాడు. అటువంటి ప్రవర్తన మానవుని జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తుంది. ప్రేమకరువై జీవితం నిస్సారమవుతుంది.

- మెహెర్‌బాబా

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

వ్యస్థాపకులు:
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## లోపలి పేజీలలో...

| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | యం. ఆర్. ఢాకే ఫాల్కర్ | 6-8 |
| 3. | విధేయత | 9-11 |
| 4. | జూబ్లీ సహవాస్ | 12-14 |
| 5. | ముంబయిలో ఉగ్రవాదం | 15 |
| 6. | సంతృప్తి | 16-19 |
| 7. | లార్డ్ మెహెర్ | 20-25 |
| 8. | బాటసారులు | 26-27 |
| 9. | యోగ భ్రష్టులు | 28 |
| 9. | నిజాయితీ | 29 |
| 10. | శిరస్సు- శిరోజములు | 30 |
| 11. | ఆంధ్రుల అతిథిగృహం | 31 |
| 12. | మా మాటలు | 32-37 |
| 11. | జీవిత సభ్యులు | 38 |

### మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

## 2009 జనవరి 3,4 తేదీలలో విశాఖలో

విశాఖ సింధియా కాలనీలో ఉన్న మెహెర్‌బాబా సెంటర్‌ని తిరిగి దాదాపు పునర్నిర్మించి జనవరి 4న మెహెర్‌నాథ్ కల్చూరీతో ఉదయం 9 గంటలకు ప్రారంభింపచేస్తున్నట్లు కార్యదర్శి శ్రీ పి.ఎస్.ప్రకాశ్‌మెహెర్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సహవాస్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ కోడూరి ప్రసాద్, శ్రీ ఎ.ఎస్.జగన్నాథ్, శ్రీ వై.ఎస్.రావ్ పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. కాగా, జనవరి 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి బాబా సంకీర్తన కార్యక్రమం శ్రీ సి.వై.చింతామణి, శ్రీ రాజేంద్రమెహెర్, (ఝూన్సి), శ్రీమతి సుశీల, శ్రీ కె.వి.రమణ తదితరులతో ఏర్పాటు చేసినట్లు శ్రీ ప్రకాశ్ మెహెర్ తెలిపారు. విశాఖపట్నం నుండి 6 కి.మీ. దూరంలో సింధియా న్యూ కాలనీలో బాబా సెంటర్ ఉందని, చక్కటి బస్సు సౌకర్యం కలదని ఆయన అన్నారు. మరింత సమాచారం కోసం 9849645057 లేదా 9247545977 సంప్రదించగలరు.

## ఉయ్యూరులో - జనవరి 11 ఉ॥ 6 నుండి

కృష్ణాజిల్లా ఉయ్యూరులో జనవరి 11 ఉదయం 6 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలదాకా స్థానిక వెలగపూడి రామక్రిష్ణ మెమోరియల్ హై స్కూల్ ఆడిటోరియంలో మెహెర్ ప్రేమిక సహవాస్ నిర్వహిస్తున్నట్లు సెంటర్ కార్యదర్శి శ్రీ దుర్గా ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మెహెర్‌బాబా 1954లో జరిపిన ఆంధ్రా పర్యటనలో భాగంగా విజయవాడ నుండి మచిలీపట్నం వెళ్తూ మార్గంలో ఉయ్యూరులో కొంతసేపు ఆగారు. ఆనాడు ఉయ్యూరు గ్రామంలో వీరమ్మతల్లి జాతర జరుగుతోంది. జాతర వేడుకల్లోని రంగులరాట్నాన్ని బాబావారు ఎక్కి కొంతసేపు విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం అక్కడనుండి బందరుకు వెళ్ళారు. ఇది జరిగి నేటికి ఐదు దశాబ్దాలు దాటింది. ఆ జ్ఞాపకాల దొంతరలు నెమరు వేసుకునేలా ఉయ్యూరులో జనవరి 11న ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు, బాబా ప్రేమికులందరూ విశేషంగా హాజరు కావాలని శ్రీ దుర్గాప్రసాద్ కోరారు.

## మెహెరస్థాన్‌లో -జనవరి 6, సాయంత్రం 6 గం॥ నుండి 8.30

కొవ్వూరులోని మెహెరస్థాన్‌లో జనవరి 6 సాయంత్రం 6 గంటల నుండి 8.30 దాకా ప్రత్యేక బాబా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీ వై.ఎస్.రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మెహెరాబాద్‌నుండి శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరి, టోనీ గ్రిస్ (యు.ఎస్.ఎ.), శ్రీ బి.రామక్రిష్ణయ్య హైదరాబాద్ నుండి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని ఆయన అన్నారు.





సంపాదకీయం

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**బాబా భక్తులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. క్రొత్త సంవత్సరంలో అన్నింటా అందరికీ శుభం కలగాలని మెహెరుడ్ని కోరుకుందాం!!**

●●●

సాధారణంగా, చాలామంది తమను "మెహెర్‌బాబా భక్తులు" అనడం ఇష్టపడరు. మెహెర్‌బాబా భక్తులు అనేకంటే "మెహెర్‌బాబా ప్రేమికులం" అని తమను సంభోదించమని చాలామంది కోరతారు.

ఎందుకటా?? **"తనని భగవంతునిగా నమ్మి, ఆరాధించేవారందరూ- తన ప్రేమికులు కావాలన్నారు"** మెహెర్‌బాబా.

ఐతే ప్రతీవారూ బాబా ప్రేమికులు కాజాలరని మాగట్టి నమ్మకం. నూటికి 95 శాతాన్ని - బాబా భక్తులుగా సంభోదించడమే సబబు.

భక్తునికి- ప్రేమికునికి బేధం హస్తిమశకాంతరం వుంది.

అనుక్షణం తనను - తన వాళ్ళందరు సుఖ, భోగ భాగ్యాలతో, కష్టం అంటే ఎరుగని రీతిలో చల్లగా చూడవయ్యా- అని భగవంతుడ్ని ప్రతిరోజూ ప్రార్థించడం భక్తులకు సర్వసాధారణం. ఇంకా ఇలా అనేక కోరికలు కోరడం భక్తులకు ఒక రివాజు.

ఐతే, ఇందుకు పూర్తి విరుద్ధంగా ప్రేమికులు తన ప్రియతముడైన దేవదేముడు నుంచి ఏమీ ఆశించరు. సరికదా - వారి కష్టం- సుఖం అంతా తన ప్రియతముడు-భగవంతుడు **"మెహెర్‌బాబా ఇచ్ఛ"**గా స్వీకరిస్తారు. ప్రేమికులు త్యాగధనులు.

●●●

కాబట్టి అందర్నీ బాబా ప్రేమికులని సంభోదించడం సహేతుకంకాదు. అయితే ఏనాటికైనా ఒకరోజు అందరూ బాబా ప్రేమికులే అవుతారు కాబట్టి అలా సంభోదించడంలో తప్పేమీలేదని సర్ది చెప్పుకోవచ్చు.

కాగా, క్రొత్త సంవత్సరంలో, 2009 జనవరిలో విశాఖ, కొవ్వూరు, ఉయ్యూరులలో ప్రత్యేక బాబా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అన్నింటికంటే అత్యంత ప్రధానమైన అవతారుని అమరతిథి జనవరి 31న మెహెరాబాద్‌కు తప్పక హాజరవుదాం. మెహెరాబాద్‌లో వసతి ఏర్పాట్లకు తగిన రుసుం జనవరి 7 లోగా వారికందేలా పంపుకోవాలి. ఈ ప్రయాణానికై అన్ని ఏర్పాట్లు సత్వరం చేసుకోవాలని మనవి.

# ధాకేజీ జీవిత సంగ్రహం నుంచి

## డబ్బుమీద ప్రేమే లేదాయనకి



మెహెర్‌బాబా 1925 జూలై 10న మౌనం చేపట్టాక సుమారు రెండేళ్ళపాటు పలక–బలంతో తాను చెప్పదల్చుకున్న విషయాలు చెప్పేవారు. ఆ తర్వాత అక్షరఫలం– ఇంగ్లీషు అక్షరాలుగల పలకతో – తాను చెప్పదల్చుకున్న అక్షరాలపై చూపుడు వేలుతో బాబా చూపిస్తుంటే, ఆయన శిష్యులు ఆ విషయాలు వివరించేవారు.

ఒక రోజున మేమందరం బాబా సమక్షంలో కూర్చుని వున్నాం. కాశీ క్షేత్రం నుంచి ఒక వ్యక్తి వచ్చాడు. బాబా పాదాలకు నమస్కరించి, ఆయన ఎదురుగా మిగిలిన బాబా శిష్యులందరితో కల్సి కూర్చున్నాడు. బాబా అతని రాక గురించి అడిగి తెలుసుకున్నారు. తాను కాశీ యాత్రకి వెళ్ళి తిరుగు ప్రయాణంలో వున్నానని చెప్పాడు. తన తిరుగు ప్రయాణంకై కావల్సిన టిక్కెట్ కొనుక్కోవడానికి డబ్బు తక్కువయిందని చెప్పాడు. దాంతో టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తుంటే రైల్వేవాళ్ళు అహ్మద్‌నగర్‌లో దింపేశారని చెప్పాడు. అంతక్రితం రోజు రాత్రంతా రైల్వే ప్లాట్‌ఫారంపైనే వున్నానన్నాడు. రాత్రి తాను ఒక కలగన్నానని, ఆ కలలో ఒక సాధువు దగ్గరకి వెళ్తే ఉదారంగా దానం చేస్తాడని కలగన్నట్లు చెప్పాడు. ఆ డబ్బుతో కాశీ నుంచి తిరిగి స్వగ్రామం చేరాక, సాంప్రదాయ పరంగా బ్రాహ్మణులందరికీ భోజనాలు ఏర్పాటు చేస్తాననీ ఆతనన్నాడు. అహ్మద్‌నగర్‌లో విచారిస్తే, దగ్గర్లోని మూడుమైళ్ళ దూరంలో సద్గురు మెహెర్‌బాబా ఉన్నారని చెప్పారు. దాంతో ఇక్కడికి వచ్చానని, దయతో వెయ్యిరూపాయలు దానం చేయాలని బాబాని ఆ ఆగంతకుడు కోరాడు.

నిజమే! కాశీయాత్ర నుంచి స్వగ్రామం చేరాక, సాంప్రదాయపరంగా, హిందూ ఆచారం ప్రకారం బ్రాహ్మణులు కొందరికి భోజనాలు పెట్టాలి. అదీ నిజమే అని బాబా అంటూ – సరిగ్గా నీవు అహ్మద్‌నగర్‌లో కలగంటున్న సమయంలోనే నాకూ మెహెరాబాద్‌లో ఒక కల వచ్చింది. అదేమంటే, ఇలా ఒక కపటి వ్యక్తి నీ దగ్గరకు కొంత డబ్బు దానం కోసం వస్తాడు– అతనికెలాంటి సహాయం చేయెద్దని– సలహాగా





నాకూ ఒక కల వచ్చిందని బాబా అతనితో అన్నారు.

బాబా భలే జవాబిచ్చారని మేమందరం ఆనందించాం.

బాబా మాకేసి చూస్తూ, మాతో ఏదో మాట్లాడుతున్నారు.

కొంతసేపయ్యాక బాబా మాలో ఒకరిని పిలిచి వెయ్యిరూపాయలు తీసుకురమ్మన్నారు. బాబా డబ్బు తన చేత్తో తాకేవారుకాదు. అలా తీసుకొచ్చిన వెయ్యి రూపాయల్ని ఆ వ్యక్తికి ఇమ్మన్నారు. ఆ డబ్బుతో బ్రాహ్మణులందరికీ సంతర్పణచేసుకోమన్నారు.

ఆతడు ఆ డబ్బులు చేతబట్టుకుని, బాబా పాదాలకు మరోమారు దణ్ణం పెట్టుకుని, వేగంగా– ఒకవేళ ఆగితే, తిరిగి మళ్ళీ ఏమంటారోననే భయంతో వేగంగా– పరుగులాంటి నడకతో చక్కాపోయాడు.

ఆతనిపట్ల బాబా ప్రదర్శించిన తీరు చూసి మాకందరికీ ఆశ్చర్యం వేశింది. ఆ తర్వాత బాబా మాతో ఇలా అన్నారు. మీరందరూ డబ్బుని ఎంతగానో ప్రేమిస్తారు. డబ్బుకి ఎంతో ప్రాధాన్యత – విలువ ఇస్తారు. నాకు డబ్బుతో ఎలాంటి పనీలేదు. నేను అతనికి వెయ్యిరూపాయలు ఇచ్చాను. ఇందుకు ఒక ప్రత్యేక కారణం వుంది. అదేమంటే– తాను ఆ డబ్బు తీసుకోవడానికి ఎలాంటి అర్హత లేకపోయినా, దొంగసాధువుగా గుర్తించాక కూడా, ఆరంగాంలోని సద్గురు మెహెర్‌బాబా నాకు డబ్బిచ్చారేనని అతను తప్పక ఆలోచిస్తాడు. ఆతను ఇంటికి వెళ్ళాక కూడా హిందూ ఆచారంగా పలువురు బ్రాహ్మణులకు భోజనం పెట్టకుండా తనకు– తన కుటుంబం కోసం ఖర్చుచేసుకున్నా కూడా తన జీవితాంతం నా గురించి ఆతడు మరచిపోడని బాబా అన్నారు.

### నూతన సంవత్సర శుభాకాంక్షలు



## అవతార్ మెహెర్‌బాబాకీజై.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

"నేను యిచ్చే సందేశం ఒక్కటే. నేను దానిని ప్రతియుగంలోను యిస్తున్నాను. నేను అందరికీ యిచ్చే సందేశం భగవంతుని ప్రేమించండని"

– మెహెర్‌బాబా

యుగావతారుడైన ఆ బాబా మీకు 2009 సంవత్సరంలో సకల శుభములను ప్రసాదించుగాక!

– డా॥ ఎం.బి.వి.ఐ.ఆర్ శర్మ

# బ్రహ్మచర్యం



ఒకసారి, స్కూల్లో టీచర్లుగా పన్జేస్తున్న మమ్ముల్ని ఓ ఆరు మందిని పిల్చి మీరు 'బ్రహ్మచారి'గానే పెళ్ళి చేసుకోకుండా ఉంటామని- ప్రతిన చేయమన్నారు. మా స్నేహితులు బాబా కోరినట్లు ప్రతిన చేయడానికి సిద్ధపడ్డారు. నా వంతు వచ్చే సరికి **'బ్రహ్మచర్యం'**- నావల్ల- సాధ్యం కాదని నిక్కచ్చిగా బాబాతో చెప్పాను. బాబా ఊరుకున్నారా? కారణమేమిటని ప్రశ్నించారు. ఇందుకు నాలుగు కారాణాలున్నాయని ఇలా చెప్పాను.

1) ఇప్పుడు నా వయస్సు 27. మా కుటుంబాలలో ఆడపిల్లలకు 15 సంవత్సరాల వయస్సురాగానే పెళ్ళి చేసేస్తారు. నేను ఇంకా ఆగానంటే నాకు సరైన జోడి దొరకడం కష్టమౌతుంది.

2) మరొకటి ఏమంటే, మా ఇంట్లో నేనే పెద్దవాడ్ని. నేను కనుక పెళ్ళిచేసుకోకపోతే, నా తమ్ముళ్ళు- నా తర్వాత వాళ్ళందరూ పెళ్ళిళ్ళుకాక ఇబ్బంది పడవల్సి వస్తుంది. నా కుటుంబ బాధ్యతల రీత్యా నాకు బ్రహ్మచర్యం - చాలా కష్టం.

3) అంతేకాదు, నేను మీ ప్రక్కన కూర్చున్నప్పుడు మీ శిష్యురాళ్ళు, మహిళా భక్తులు మీ దర్శనం కోసం వస్తున్నప్పుడు కూడా నాలోని కోరికల్ని అణుచుకోలేనని బాబాతో అన్నాను.

4) అలాగే, నన్ను ఒంటరిగా ఒక అమ్మాయితో ఒక గదిలో వుంచితే కూడా నేను - నా మనస్సు అదుపులో వుండదు.

మీరు కనుక, పైన చెప్పిన నా నాల్గు బలహీనతలు తొలగించినట్లైతే, బ్రహ్మచర్యం స్వీకరించగలనని బాబా ఎదుట చెప్పుకున్నాను.

నీవు కనుక పెళ్ళి చేసుకోకుండా - బ్రహ్మచారిగా వుంటే- నిన్ను వివేకానందునిగా తీర్చిదిద్దుతానన్నారు. నా వల్ల సాధ్యం కాదులే బాబా అని సున్నితంగా - నా బలహీనతలు ఏకరవు పెట్టాను.

బాబా నవ్వుతూ- **ఒకే- రేపే పెళ్ళి చేసుకో** అని ఆనాడు అభయం ఇచ్చారు. ●





బాబా సందేశం

# విధేయత

ఒక సందర్భంలో - విధేయత (OBEDIENCE) గురించి ఇచ్చిన సందేశంలో మెహెర్‌బాబా ఇలా అన్నారు.

విధేయత నాలుగురకాలు అని బాబా అన్నారు.

1) **The obedience of the soldier who obeys out of a sense of *duty***

**సైనికుని విధేయత**- అది అతని వృత్తిధర్మం

2) **The obedience of the servant, *Paid* obedience, the higher the pay the louder the "*Yes Sir*" !**

**సేవకుని విధేయత**- అది మనం ఇచ్చే జీతంపై ఆధారపడి వుంటుంది. ఎంత ఎక్కువ జీతం ఇస్తే 'విధేయత' అంత ఎక్కువ చూపిస్తాడతను.

3) **The obdience of the slave, obedience through *fear of punishment***

**బానిస- చూపే విధేయత** - ఎలాంటి శిక్ష విధిస్తారోనన్న భయంపై ఆధారపడి వుంటుంది.

4) **the obedience of the lover, obedience through *love.***

**ప్రేమికుని విధేయత**- ప్రేమద్వారా ఉంటుందన్నారు.

ఇలాంటి ప్రేమతో కూడిన విధేయత తాను కోరుకుంటానని తనవారందరికీ పలుమార్లు పలు విధాల మెహెర్‌బాబా చెప్పారు.

భగవంతుడు అంటే 'ప్రేమ'. ఇదే మెహెర్‌బాబా సందేశం. ప్రేమావతారుడు- మెహెర్‌బాబా. ఎక్కడయితే ఎవరయితే 'ప్రేమతో' వ్యవహరిస్తారో - వారి ముఖవర్చస్సులో భగవతత్వం తొణికిసలాడుతుండటం మనం గమనిస్తున్నాం.

**హెన్రీ డేనియన్ డిడాచోవ్**- (33) ఇతనొక అమెరికన్ దేశీయుడు. శాన్ ఫ్రాన్సిస్‌కోలో ఐ.వీ.డ్యూస్ ద్వారా 1955లో తొలిసారిగా మెహెర్‌బాబా గురించి తెలుసుకున్నాడు. ఈతను (Merchant Marines)లో వాణిజ్య ఓడల్లో పనిచేస్తున్నాడు. జీన్ ఆడ్రియల్ రాసిన The Avatar పుస్తకాన్ని ఈతను చదివాడు. తాను పనిచేసే వాణిజ్య ఓడలు కలకత్తా ఓడరేవుకి చేరినప్పుడు ఒకసారి బాబాని కలవాలని ప్రయత్నిస్తే, అందుకు బాబా కేవలం ఐదు నిముషాలు అనుమతించారు.

అది సెప్టెంబర్ 7, 1959 ఉ.8.30 ని॥లు.

కలకత్తాలోని బాబా ప్రేమికుడు శ్రీ ఎ.సి.ఎస్.చారి వెంటరాగా డిడొల్‌చోవ్ మెహెరాజాద్‌కు సరైన సమయానికి చేరుకున్నాడు. బాబా ఆరోజుల్లో ఏకాంత వాసంలో వున్నారు. ఎవ్వరినీ కలవడం లేదు. ఉత్తర ప్రత్యుత్తరాలు లేవు. ఆ మాటే బాబా ఆ ఆంగ్లేయునితో చెబుతూ నీవు చాలా అదృష్టవంతుడివి. ఎవరికీ అనుమతి లేని సమయంలో నీవు నా దగ్గరకు రాగల్గావన్నారు. నీవల్ల ఎ.సి.ఎస్.చారికి కూడా అరుదైన అవకాశం దొరికిందన్నారు. ఈ సమయంలో నాకు పాదాభివందనం చేయనివ్వను అంటూ I know everything, Harry and your love pleases me అన్నారు.

బాబాతో వున్న ఈ సమయంలో తన శరీరంలో ఏదో తెలియని విద్యుత్‌శక్తి లాంటిది నిలువునా ప్రవహించినట్లైందని ఆ తర్వాత తన దర్శనభాగ్యం గురించి ఆ విదేశీయుడు చెప్పుకొచ్చాడు.

అది అలావుంచితే, ఆ విదేశీయుడ్ని ఉద్దేశించి బాబా తన సందేశాన్ని సంజ్ఞల ద్వారా చెబుతుంటే, బాబా ప్రేమికుడు ఏరుచ్ తన గళంతో వివరిస్తున్నాడు. డిడొల్‌చోవ్ మాత్రం ఇదేం పట్టించుకోకుండా బాబాకేసి తదేకంగా చూస్తున్నాడు. ఇది చూసి బాబా- **నేను చెబుతున్నది నీవు వినడం లేదనుకుంటా**?? అని అన్నారు. దాంతో తిరిగి యథా స్థితికొచ్చిన డిడొల్‌చోవ్

Baba I am unable to love you as much as I wish, I want to love you as you want to be loved. I long to do that ...

**నేను నిన్ను ప్రేమించాలనుకున్నంతగా ప్రేమించలేకున్నానని- బాబాతో ఆ విదేశీయుడు అన్నాడు.**

**నిన్ను ప్రేమించవల్సినంతగా నిన్ను ప్రేమించాలని నాకు వుంది. కానీ ఆపని చేయలేక పోతున్నాననిపిస్తోంది, అని తన మనస్సులోని మాటలు చెప్పాడు.**

అందుకు బాబా సమాధానంగా నన్ను ప్రేమించవల్సినంతగా ప్రేమించే ప్రేమికుడే నాకు తటస్థపడలేదని బాబా అన్నారు.

ప్రేమలో పడ్డ ప్రేమికుడు ఆ ప్రేమను తనివితీరా అనుభవిస్తూ- తిరిగి ఆ ప్రేమ ఎంత మధురంగాఉందో వర్ణించలేడు.

ప్రేమకు అవధులు లేవు.

ప్రేమకు కొలబద్ద ఏమీలేదు.

నీవెంతగా ప్రేమించదల్చుకుంటే అంతమేర ప్రేమించు.





**ఐతే, విశేషమేమంటే ప్రేమ అనంతమైంది.**

**ప్రేమికుల సంఖ్యే పరిమితంగా వుందని బాబా ఆతనితో అన్నారు.**

ఎంత సరళమైన సున్నితమైన మాటలో కదా!! అందుకే, .

ఇంగ్లీషు చదివి అర్థంచేసుకునే వీలున్న పాఠకులకోసం బాబావారి మాటలు యథాతథంగా ఇక్కడ ప్రచురిస్తున్నాం. దయచేసి పరిశీలించండి.

**Baba replied, explaining, "Until now, I have not got a lover who loves me as I should be loved.**

**When a lover is in love, he experiences his love continuously and cannot express it. Love has no limit. You can love as much as you can because love is not in short supply. As a matter of fact, there is a shortage of lovers.**

**Just remember that obedience is supreme. In the beginning and end of love there is only obedience.**

బాగా గుర్తుంచుకో. 'విధేయత' అన్నింటికంటే అత్యున్నతమైంది. ప్రేమకు ముందు-చివరన విధేయత మాత్రమే ప్రధానం. నేను ఏకాంతవాసంలో వున్న సమయంలో వచ్చావు. నీతో మరోమారు సమావేశం కాలేను. ఈ రోజుల్లో నేను ఎలాంటి బహుమతులు అంగీకరించడం లేదు. కానీ నీ దగ్గర్నుంచీ నేనెలాంటి బహుమతి కోరడం లేదు. ఐనా కూడా ఒక చిన్న విషయం అదేమంటే నీ ప్రేమను నాకు బహుమతిగా ఇవ్వమని కోరుతున్నాను. చివరిదాకా నా కొంగును జారవిడచవద్దు. రోజు రోజుకీ అధికంగా నన్ను ప్రేమించు. నీ వెక్కడికి వెళ్ళినా నన్ను నీతో తోడుగా తీసుకెళ్ళు. బాబా అన్నింటా వున్నాడు. అనునిత్యం ఆయన్ని నీ సహచరునిగా గుర్తుంచుకో!! అని బాబా ఆతనికి తన సందేశమిచ్చారు. ముందుగా ఈ విదేశీయుడికి కేవలం ఐదు నిముషాలు బాబా పర్మిషన్ ఇచ్చినా, ఆతని అదృష్టం కొద్దీ రెండు గంటలుపైగా ఆతను బాబా సమక్షంలో వున్నారు.

# హెల్ప్‌లైన్

మెహెర్‌బాబా పత్రిక బట్వాడాకు సంబంధించి మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.

# జూబ్లీ సహవాస్

హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్సు బాబా సెంటర్ 22న వార్షికోత్సవాన్ని వేడుకగా, ఘనంగా నవంబరు 14న జరుపుకున్నారు. బాబా ప్రేమికులు అనేకమంది హైదరాబాద్ చుట్టు ప్రక్కల జిల్లా నుండి ప్రత్యేకంగా హజరయ్యారు. ఖమ్మం నుండి శ్రీ ఆర్.రామ చంద్రయ్య, నిర్మల్ సెంటర్ నుండి జొన్న విజయకుమార్, మెదక్, సంగారెడ్డి, నిజామాబాద్, కంకల్, ఇలా పలు ప్రాంతాల నుండి విశేషంగా బాబా ప్రేమికులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉదయం 9 గంటలనుండి ఐదు గంటల దాకా సహవాస్ కార్యక్రమం కొనసాగింది. ముందుగా కార్యక్రమాన్ని శ్రీ దమన్‌లాల్ సప్తవర్ణ పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం శ్రీ బసవపున్నయ్య, శ్రీ కుమార్‌బాబులు ధుని ప్రజ్వలన చేశారు. శ్రీ తోట నాగేశ్వరరావు ప్రయోక్తగా వున్నారు. **"పెర్షియా దేశంలో ఆర్మీ జనరల్‌కు అవతారుని దర్శన భాగ్యం"**– లఘు నాటికను ప్రదర్శించారు. ఈ నాటికలో ఆర్మీ జనరల్‌గా శ్రీ ఎన్.మల్లిఖార్జునరావ్, శ్రీ నోరి సూర్యనారాయణ మెహెర్‌బాబాగా, అప్పట్లోని బాబా కార్యదర్శి **ఛాంజీ** వేషధారణలో శ్రీ యం.పన్నగేశ్వరరావు తగిన పాత్రలను ధరించారు. మరో లఘునాటిక **'నివృత్తి'** ప్రదర్శనలో మెహెర్‌బాబాగా శ్రీ నోరి సూర్యనారాయణ, జ్ఞానానందస్వామి పాత్రలో శ్రీ పి.ఎస్.కె.శర్మ, ఛాంజీగా శ్రీ యం.పన్నగేశ్వరావు, శిష్యులుగా శ్రీ వి.సుధాకర్ తదితరులు నటించారు. కుమారి ఆశ్చర్య కూచిపుడి నృత్య సంగీత బాణిలో, కుమారి మెహెర్‌నిధి చక్కని నాట్య ప్రదర్శన ఇచ్చారు. కాగా శ్రీ లక్ష్మీ నారాయణ, సిరిసిల్ల, శ్రీ బి.రామక్రిష్ణయ్య శ్రీమతి ఎస్.ఎస్. లక్ష్మి, శ్రీ ప్రసాద్‌రాజు, శ్రీ కోడూరి ప్రసాద్ అవతారుని సందేశాలపై ప్రసంగించారు.

ఐతే, కోడూరి ప్రసాద్ గారి ప్రసంగం సభికుల్ని ఆలోచింపజేసేదిలా వుంది. వారి మాటలు బాబా ప్రేమికుల హృదయాలకు నేరుగా తాకేవిలా వున్నాయి.



ఎప్పుడూ గంభీరంగానూ, క్లుప్తంగా మాట్లాడే కోడూరి ప్రసాద్ ఆ రోజున మనస్సులోని మాటలు కొన్నింటిని తన సహజరీతిలో చెప్పారనొచ్చు.

మెహెర్‌బాబా ఆంధ్రా పర్యటనలో భాగంగా కొవ్వూరు వచ్చినప్పుడు కోడూరివారి





యింట్లో రెండు దఫాలు బసచేశారు. కొవ్వూరులో మెహెరస్థాన్‌ను నిర్మించిన కోడూరి కృష్ణారావ్ వారి కుమారుడుగా బాబా ప్రేమికులందరికీ ఈయన పరిచయమే. కొవ్వూరులో బాబా వీరి ఇంట్లో బస చేసిన రోజున తనతో చాలా సరదాగా ఉన్నారని ఆయన త్రాగిన టీని తనకు ప్రసాదంగా ఇచ్చి త్రాగమన్నారని కోడూరి ప్రసాద్ నాటి రోజులు గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో యుక్తవయసులో ఉన్నానేమో, భగవంతుని సన్నిధానంలో భగవంతునితో నేరుగా మాట్లాడుతున్నానన్న భక్తిభావం ఆనాడు ఏమీ తనకు కలగలేదన్నారు. మెహెర్‌బాబా పూనే గురుప్రసాద్‌లో వుంటున్న రోజుల్లో కూడా తాము బాబా దర్శనం చేసుకున్నామన్నారు. పలుమార్లు మెహెరాజాద్‌కు వెళ్ళామన్నారు. బాబా తనతో చాలా సరదాగా మాట్లాడినా ఆ అనుభూతి, ఆ అరుదైన అదృష్టం ఏమిటో ఇప్పుడు అర్థమౌతోందన్నారు.

"నోట్లో వెండి చెంచాతో పుట్టారు" 'Borned with Silver spoon' అంటారే– దాదాపు అలాంటిది తన బాల్య జీవితం అని చెప్పుకొచ్చారు. 1950వ దశకంలోనే గోదావరీ నదీ తీరాన జల్సాసా చిన్న కారునడుపుతూ ఆనందంగా గడిపాను. మద్రాసులో ఎం.ఏ. డిగ్రీ చేసే రోజుల్లో కూడా గొప్ప ధనవంతునిగా దర్జా జీవితం అనుభవించాను. ఏనాడూ చీకూ చింత ఎరగనని తన జ్ఞాపకాల దొంతరలను ఆవేళ సభికులముందుంచారాయన.

"కష్టం అంటే ఏమిటో ఎరుగని కులాసా జీవితం నాది. అందుకు నా తండ్రి ఎంతగానో ప్రోత్సహించారు. తండ్రి అంటే భయం కంటే గొప్ప ప్రేమనాకుండేది. ఆయన పట్ల నాకు అమితమైన గౌరవం, భక్తి వుండేది. మానాయన నా పట్ల ఏనాడూ పరుషంగా మాట్లాడలేదు".

ఐతే– బాబా నాతో ఒక సందర్భంలో మాట్లాడుతూ **మీ అమ్మా– నాన్నలలో** ఎవరిమీద నీకు ప్రేమ ఎక్కువ అని ప్రశ్నించారు.

క్షణం మాత్రం తడుముకోకుండా **మా అమ్మ అంటేనే** నాకు ఎక్కువ ప్రేమ అన్నాను. నిజానికి నా తండ్రిమీదనే ఎక్కువ ప్రేమ వుంది. ఎందుకు బాబా ఎదుట అలా అన్నానో అప్పట్లో అర్థం కాలేదు కాని ఆ తర్వాత మా తండ్రి మరణించాక, నా తల్లి– నా దగ్గరే ముప్ఫై సంవత్సరాలకు పైగా బ్రతికి వున్నారు. ఆమెతో ఎంతో ప్రేమగా వున్నాను. మెహెర్‌బాబా మాటలకు అర్థం చాలా లోతుగా వుంటుందని నాకిప్పుడు అనిపిస్తుందన్నారు.

ఎం.ఏ. చదువు పూర్తిచేసి కొవ్వూరు తిరిగి వచ్చిన వెంటనే కొవ్వూరు మున్సిపాలిటీ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా నన్నుఎన్నుకున్నారు. దొర బాబులా బ్రతికాను. అనంతరం రాజకీయంగా, స్థానిక పట్టణ ప్రథమ పౌరుని హోదాలో చాలాకాలం ఆనందం

అనుభవించాను.

కొవ్వూరులో మెహెర్‌బాబా దేవాలయం నిర్మించాలని మా తండ్రి బాబాని కోరితే అందుకు ఆయన అనుమతి ఇస్తూ ఎవరిదగ్గర్నుంచి విరాళాలు సేకరించవద్దని ఆదేశించారని ప్రసాద్ గుర్తుచేసుకున్నారు. మెహెర్‌స్థాన్‌లో బాబా తన విగ్రహ తయ్యారీ కోసం ముంబాయిలోని ఒక శిల్పికి అప్పగించారని, ఆతని కోసం బాబా స్వయంగా చాలాసేపు తన సమయం కేటాయించారని ఆయన అన్నారు.

ఆ రోజుల్లో తాముచేసే వ్యాపారంలో లక్ష రూపాయలు లాభం వస్తుందని హైదరాబాద్ వస్తే, అనుకున్నదానికి అనేకరెట్లు లాభాలు ఒడిలో వచ్చి పడితే, కార్లో వెళ్తూ - ఆ సంపాందించిన ఆ సొమ్ముని భద్రంగా ఎలా తీసుకెళ్ళాలనే సమస్య తమకుండేదని నాటి తమ సంపాదన గురించి రెండు మాటల్లో ఆయన వివరించారు.

ఇదంతా అవతారుని అనుగ్రహం అంటూ ఆ పరిస్థితులన్నింటికీ భిన్నంగా నేడు తన కాలం గడుపుతున్నానని అన్నారు.

అవతార్ మెహెర్‌బాబా సాక్షాత్తూ భగవంతుడు. ఆయన కరుణ, ప్రేమ మనం కోరుకోవాలి. ఆనాడు నేను అనుభవించిన ధన, ధాన్యాదులు, బాబా నాకు ఇచ్చిన భిక్షగా నేను భావిస్తున్నాను. "ప్రస్తుతం నా ఈ కష్టనష్టాలు ఆయన ఇచ్ఛ"గా స్వీకరిస్తున్నానని, మెహెర్‌బాబా యుగావతారునిగా నమ్మి, భరించి, తరించండని ఉద్వేగంగా, తన ప్రసంగం ముగించారు.

## విశ్రాంతి పెద్దలకు విజ్ఞప్తి:

శ్రీ రాజేంద్ర మెహెర్, సెంటర్ కార్యదర్శి తన నివేదిక సమర్పించారు. పలు ప్రాంతాలనుంచి ఎందరో జూబ్లి సెంటర్‌కు వస్తున్నారని, ఈ కారణంగా విచ్చేసే ప్రేమికులకు తగిన సమాచార, సహకారం అందించేందుకుగాను విశ్రాంతి జీవితం గడుపుతున్న పెద్దలు తగిన సమయం కేటాయించాలని కోరారు. బాబా ప్రేమికులు ఐచ్ఛికంగా ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 7 దాకా ఉండగల్గినవారు తమ పేర్లు, అడ్రస్సులతో తనని సంప్రదించాలని కోరారు. (రాజేంద్ర మెహెర్ 98490 46848).

జూబ్లి బాబా సెంటర్‌లో ప్రతి ఆదివారం ఉదయం 10 నుండి 12 గంటల వరకు, అలాగే ప్రతి నెలా 12వ తేదీన సాయంత్రం 5 నుండి 7 గంటలలోపున ధుని వెలిగించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ నోరి మెహెర్‌చంద్ (92465-86261) తెలిపారు.





# ముంబయిలో ఉగ్రవాదం 26/11



ముంబయిలో ఉగ్రవాదం 26/11 వెర్రితలలు వేసింది. ఉగ్రవాదులు 171 మంది ప్రాణాలు బలిగొన్నారు. మెహెర్‌బాబా భక్తులుగా ముంబయి ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, అదే సమయంలో ఒక చిన్న విషయం ప్రస్తావించడం సముచితమని మా భావన.

ముంబయిలోని తాజ్ హోటల్ సమీపంలోని Leopold's restaurant దగ్గర తొలిసారిగా బుధవారం రాత్రి కాల్పులు ప్రారంభమైనాయి. ఈ రెస్టారెంట్ యజమాని బహుశా బాబా ప్రేమికుడైవుంటాడు. ఎందుకంటే హోటల్‌లో యజమాని/క్యాషియర్ కూర్చునే స్థానానికి పైభాగాన మెహెర్‌బాబా నిలువెత్తు - రియల్ హాపీనెస్- చిత్రపటం - ఉంది. అలాగే ఆ రెస్టారెంట్ బయట పార్క్‌చేసిన యజమాని కారు అద్దాలకు అవతార్ మెహెర్‌బాబా చిత్రపటం స్టిక్కర్‌ను పై చిత్రంలో స్పష్టంగా చూడొచ్చు. దుండగులు తాజ్‌పై దండయాత్రకు బయలుదేరేముందు లీయోపాల్డ్‌లో సుష్టుగా తిని, హోటలు యజమాని కారుపై కూడా కాల్పులు జరిపినట్లు పై చిత్రం ద్వారా మనకు తెలుస్తుంది. మరిన్ని వివరాలకు http://www.nytimes.com/slideshow/2008/11/27/world/asia/20081127-mumbaiday_11.html సందర్శించండి.

**సేకరణ: నోరి మెహెర్‌చంద్ (92465-86261)**

# సంతృప్తి

## (మెహెర్‌బాబా ప్రవచనములనుండి)

– శ్రీమతి లక్ష్మీ కృష్ణమూర్తి




ప్రపంచంలో ప్రతి మానవుడు సంతోషాన్ని కోరుకుంటాడు. నిజానికి సంతోషానికి మూల కారణం సంతృప్తి. జీవితంలో ఎదురయ్యే కష్టాలకు మూలం అతని అసంతృప్తి. తనకున్న దాని కోసం తృప్తి చెందని మనసు ఎప్పుడూ ఏదో ఆశిస్తూనే ఉంటుంది. కోరికలు చిలవలు పలవలుగా పెరిగిపోతూనే ఉంటాయి. ఒక కోరిక తీరిన తరువాత మరొకటి పుట్టుకొస్తూనే ఉంటుంది.

మానువుడు అదుపులేని కోరికలు, అలవికాని ఆశల వలన కష్టాలు, బాధలు తానే సృష్టించుకుంటాడు. కోరికలను అదుపు చేసుకుంటూ సంతృప్తి అలవరచుకుంటే మానవుడు తానే సృష్టించుకున్న బాధలనుండి విముక్తుడవుతాడు. శాంతిని నెలకొల్పుతాడు. సంతృప్తిని సాధించగలిగినపుడు సమస్యలకు పరిష్కారం వెదుకవలసిన అవసరం ఉండదు. ఎందుకంటే సంతృప్తిలేని వ్యక్తులకు ఎదురయ్యే సమస్యలతనికి ఉండవు. జీవితంలో క్లిష్టపరిస్థితులు ఎదురుకావు. ప్రశాంతంగా జీవితం సాగిస్తాడు.

బాబా మండలివారికి ఒకసారి ఒక్కొక్కరికి ఒక్కొక్క చాక్లెట్ ఇచ్చి తినమన్నారు. వారు బాబా ఆదేశాన్ని అనుసరించారు. చాక్లెట్ నోట్లో ఉన్నంత సేపు సంతోషం నెలకొంటుంది. అది పూర్తిగా కగిరి పోయాక మళ్ళీ నాలుక మామూలు స్థితికి వస్తుంది. కోరికలుకూడా అంతే. సఫలమయినపుడు కలిగే ఆనందం చాలా స్వల్పం. క్షణికం అన్నారు బాబా.

కోరికలే బాధలకు కారణం కదా! మరి కోరికలను విడనాడితే? బాబా ప్రవచనాలలో ఒక వ్యక్తి కోరికలు, శత్రువులని భావించి త్యజించడానికి పూనుకుంటాడు. కాని అది



మెహెర్‌బాబా డిసెంబర్ 2008

అంత సులభం కాదు. కోరికలను విడనాడాలని పూనుకున్నప్పటికీ అతనిలోని అహం అలవాటైన కోరికలద్వారా వ్యక్తమవుతూ వాటిని వదులుకోవడానికి ఇష్టపడదు. అందువలన మనసుకు బాధ కలుగుతుంది. కానీ అట్టి బాధ ఆత్మకు ఆరోగ్య దాయకమే. ఎందుకంటే అది ఆత్మను బంధాల నుండి విడిపిస్తుంది. శాశ్వతానందానికి దారితీసే అట్టి బాధలు కనుపడని ఆశీశ్శులవంటివి అంటారు బాబా.

దీనికి ఉదాహరణగా బాబా "రోగి ప్రాణాన్ని రక్షించడానికి వైద్యుడు రోగిని ఆపరేషను చేస్తాడు. రోగి తనకున్న బాధను నివారింపజేసుకోవడానికి వైద్యుడుచేసే ఆపరేషను వలన కలిగిన బాధను భరిస్తాడు. అలాగే మనిషి కోరికలవలన నిరంతరాయంగా కలిగే బాధలను భరించవలసి ఉంటుంది. శరీరంపై ఏర్పడిన పుండు నుండి మాలిన్యాన్ని పిండివేసే ప్రక్రియ నిజానికి బాధకలిగించినా ఆ సమయంలోనే నివారణకూడా పొందుతాడు. అలాగే కోరికలను విడనాడడంలో కలిగే బాధ అనంతమైన స్వేచ్ఛానందాలను ప్రాప్తించేలా చేస్తుంది.

మానవుని పరిమిత మనసుకు కోరికలు ఆవశ్యకం. అందువలన వాటిని విడిచి పెట్టలేడు. కోరికలు అజ్ఞానం వలన కలిగాయని, కోరికలే కష్టాలకు మూలమని, మానసిక వేదన ద్వారా తెలుసుకున్నపుడు మాత్రమే వాటి స్వభావాన్ని తెలుసుకుని విడిచి పెట్ట సంకల్పిస్తాడు. ముల్లుని ముల్లుతోనే ఎలాతీస్తామో అలా బాధతోనే బాధను నివారించేయాలి.

అజ్ఞానంతో మానవుడు తనకు తనవారికి బాధలు కొని తెచ్చుకుంటాడు. అయినా నేనెందుకు బాధననుభవించాలి అని వింతగా ప్రశ్నిస్తాడు. బాధలకు ముఖ్యకారణం అసంతృప్తి. వారికి ఇంకా ఇంకా కావాలి. అత్యాశ, అహంకారం మూలంగా ప్రతీవ్యక్తి ఇతరుల సంతోషాన్ని హరించయినా తన సంతోషం కొరకు ప్రాకులాడతాడు. స్వార్థంతో తన సంతోషం కొరకు ఇతరులపట్ల నిర్దయగాను క్రూరంగాను ప్రవర్తిస్తాడు. అటువంటి ప్రవర్తన మానవుని జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తుంది. ప్రేమకరువై జీవితం నిస్సారమవుతుంది. అయితే సంతోషం సొంతం చేసుకునేదెలా?

కోరికలను అదుపు చేయగలిగినవాడు తనకష్టాలనేగాక యితరుల కష్టాలని కూడా దూరం చేయగలడు. అది నిజమైన సంతోషాన్ని వెదకుతూ పోతుంది. నిజమైన సంతోషం ఇతరుల పట్ల సర్దుబాటు తనంతో ప్రారంభమవుతుంది. అనగా వ్యక్తి తనకుకాక ఇతరులకు ప్రాదాన్యత యివ్వడం, తనను తాను మరిచి ఆస్థానం ప్రేమతోనింపడం.

అయినా నిస్వార్థ ప్రేమ చాలా అరుదు.

ప్రతీ మానవునికి ఎంతో కొంత స్వార్థచింతన ఉంటుంది. **'నేను,నాది'** అనే భావన మనసులో ఉన్నంతకాలం అతడు స్వచ్ఛమైన ప్రేమను ప్రకటించలేడు.

ఒక వ్యక్తి తన కొడుకు చిరిగిన దుస్తులను ధరించి ఉన్నపుడు అతడు ఎంతటి ప్రయత్నమైనా చేసి తనకొడుకు మంచిబట్టలు ధరించేలా చేసి ఆనందింపచేయాలని కోరుకుంటాడు. తనది స్వచ్ఛమైన ప్రేమ అనుకుంటాడు. కానీ ఆ పని వెనుక **'నాది'** అనే భావన ఉంది. ఆ వ్యక్తే ఎవరో తెలియని బిడ్డ ఆస్థితిలో ఉన్నపుడు తన కొడుకు పట్ల చూపించిన ప్రేమ అతని పట్ల చూపించడు. అలాచూపించగలిగితే ఆ ప్రేమ స్వచ్ఛమైనది స్వార్థరహితమైనది.

స్వచ్ఛమైన ప్రేమ ఒకనిపై బలవంతంగా చూపించ గలిగేదికాదు. ఒకరి నుండి బలవంతంగా పుచ్చుకునేది కాదు. స్వేచ్ఛగా, అప్పటికప్పుడు బయటకు విరజిమ్మబడాలి. పరిమితతత్వం నుండి మనిషి బయటకు రాగలిగితే స్వార్థచింతన తొలగుతుంది. స్వచ్ఛమైన ప్రేమసామ్రాజ్యంలో ప్రవేశం సులభమవుతుంది.

ఈ నిజమైన ప్రేమ సద్గురువుద్వారా మేలుకొలుపబడుతుంది. అది భగవదనుభూతికి మార్గం చూపిస్తుంది అదే సచ్చిదానంతస్థితి.

భగవద్గీతలో శ్రీకృష్ణుడు

**"యదృచ్ఛాలాభ సంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః**
**సమః సిద్ధా వ సిద్ధేచ కృత్వాపి ననిబధ్యతే"**

"ఆశించకుండా వచ్చిన దానితో సంతృప్తి చెంది అసూయ లేకుండా సుఖ దుఃఖాది ద్వంద్వాలకు అతీతుడై లభించిన దానికి లభించని దాని యందు సమదృష్టి కలిగిన వ్యక్తి బంధింపబడడు". అన్నాడు.

ఈ యుగావతారుడైన మెహెర్‌బాబా పరిధిలోకి ఆయన దయవలననే వచ్చిన మనం గమనించ వలసిన విషయమేమనగా

బాబా కోరికలతో తనవద్దకు రావద్దు అనడంలో మర్మమిదే. భవరోగాలను బాపే వైద్యుడాయన. ఈ ప్రాపంచిక బాధలకు కారణం కోరికలు. అట్టి కోరికలను విడనాడి తనవద్దకు రమ్మనడంలో మనపై ఆయనకు గల కరుణయే కారణము.

బాబా మనకు చెప్పిన సూక్తులలో, ఆయన వాంఛితంతో ఉపదేశాలు, సందేశాలలో మానవాళిపై ఆయనకుగల ప్రేమ ప్రకటితమవుతూంటుంది.

**"డోంట్ వర్రీ బీ హేపీ,**
**రియల్ హేపీనెస్ లైస్ ఇన్ మేకింగ్ అదర్స్ హేపీ".**

చింతలను వదిలి సంతోషంగా ఉండండి, నేను మీ ఊపిరి కన్నా దగ్గరగా ఉన్నాను. మీ గత సంస్కారాల ఫలితంగా అర్హమైనది మీకు ప్రాప్తిస్తుంది. కనుక కోరికలతో నా వద్దకు వచ్చి పరమాత్ముని సమక్షంలో పొందదగినది పొందే అవకాశం పోగొట్టు





కోకండి. ప్రాపంచిక కోరికలను కోరి భగవంతుని తక్కువ చేయకండి" అన్నారు బాబా. ఎల్లవేళలా మీ హృదయంలో నున్న ప్రతిష్టించండి.

"గత సద్గురువు లెవ్వరూ సాధకులను ఆసనాలు వెయ్యమని గాని, ధ్యాన యోగం అభ్యసించమని గాని ఎన్నడూ బోధించలేదు. వారంతా భగవంతుని ప్రేమించమని, సద్గురువులకు విధేయులుగా ఉండమనే చెప్పారు. కానీ అది చాలాకష్టం. యోగులు సాధకులు ఇతరులను పరిశుద్ధులను చేసి భగవంతుని దిశకు తీసుకువెడతారు. కానీ భగవంతుని పొందాలంటే భగవంతుని కొరకు మరణించవలసిందే" అన్నారు బాబా. నాగపూర్ నుండి వచ్చిన రామదాసు చౌరాసియా అనే వ్యక్తి బాబాను దర్శించి "భగన్నామాన్ని జపించే సరియైన మార్గమేది" అని బాబాను ప్రశ్నించాడు.

బాబా " రాత్రి, పగలు సహజంగా నువ్వు శ్వాసిస్తావు. దాని గురించి ఎప్పుడైనా ఆలోచించావా? రోజంతా 24 గంటల శ్వాస సహజంగాను, ఎడతెగకుండానూ సాగుతూంటుంది. ఆ విధంగానే భగవన్నామాన్ని జపించు. తినడం, త్రాగడం, కూర్చుండడం, నడవడం, మాట్లాడడం ఇలా ఏంచేసినా మనసులో స్మరించు. అలాకొంత కాలం గడిస్తే అది సహజమైన అలవాటుగా మారుతుంది. అలా జపించడం నీకిచ్చిన డ్యూటిగా భావించు. ఆలోచనలు వేరే మార్గంలో ప్రయాణించినా వాటిని నిలిపిఉంచి భగవన్నామాన్ని జపించు. అలా అదినీకు స్థిరమైన అలవాటుగా మారేవరకు ప్రయత్నం చెయ్యి. ఆ తరువాత ఏ పని చేసినా బాబా నామాన్ని జపించు. అలా అది నీకు స్థిరమైన అలవాటుగా మారేవరకు ప్రయత్నం చెయ్యి. ఆ తరువాత ఏ పనిచేసినా బాబా నామమే ముందుంటుంది. జపిస్తున్నట్లుగా కూడా మనం గుర్తించలేము. అలా సహజ అలవాటుగా మార్చుకో" అన్నారు బాబా.

"అనన్య భక్తితో నిష్కామ కర్మతో నన్ను తలచుకున్నపుడు నీ యోగక్షేమాలను నేనే వహిస్తాను" అన్న శ్రీకృష్ణునిలా బాబా. "నాపై విశ్వాసముంచి నన్నే ప్రేమిస్తూ శాశ్వతానందానికై పరితపించండి.

సుఖం వచ్చినా కష్టం వచ్చినా దానిని బాబా ఇచ్ఛగా స్వీకరించండి." అన్నారు.

బాబా ఒకసారి

"సత్యం కొరకు పోరాటంలో భగవంతునికి సైనికులులాగా మన కొరకుగాక ఇతరులకొరకు జీవించండి. సత్యాన్ని మనసా వాచా కర్మణా ఆచరించండి నిజాయితీ, సంపూర్ణ విశ్వాసంతో బాబా కొంగును విడనాడకండి" అని ప్రవచించారు.

ఆయన అండ దండలు మనకెల్లపుడూ ఉంటుంది. నిత్యమూ బాబా నామస్మరణతో మనకు సంతృప్తి, నిశ్చింత, తప్పక ప్రాప్తిస్తాయి అనడంలో సందేహం లేదు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

**ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ**

పరిష్యా నుంచి బైదులు తీసుకువచ్చిన వో కుర్రాడు చదువుపై ధ్యాస పెట్టలేక పోతున్నాడు. ఆ మాటే బాబా వారికి చెప్పాడు. ఆ వేళ ఆగస్టు ఎనిమిది. కళ్లు తెరచినా, కళ్లు మూసినా బాబా వారే కనిపిస్తున్నారట. కలలో కూడా బాబా దర్శనమిస్తున్నారట. ఎంత అదృష్టవంతుడో ఆ పిల్లాడు. ఇంతకూ అతని పేరు ఏమిటని కదూ మీ ప్రశ్న. అతగాడి పేరు ఎస్పేందియర్ వేశాలి. వయస్సు పదహారు ఏళ్ళు. 'నాకు దేని పట్లా ఆసక్తి లేదు బాబా. నా ధ్యాస అంతా నీ మీదనే. ముక్తి మార్గములో పోవాలని వుంది. నా కీ చదువుల నుంచి ముక్తిని ప్రసాదించు', అని వేడుకొన్నాడు.

ఎస్పేందియర్‌ని వో కంట గమనిస్తున్న మండలివారు కలుగజేసుకొని, 'ఈ కుర్రాడు నిజమే' చెప్తున్నాడన్నారు. 'వీడు అందరిలాంటి వాడుకాదు. ఎప్పుడూ వొంటరిగా కూర్చుంటాడు. ఏడుస్తూంటాడు. ఎందుకు ఏడుస్తున్నావురా అని అడిగితే కారణము చెప్పడు. ఏమి లేదు అంటాడు', అని చెప్పారు.

బాబాకి ఎస్పేందియర్ సంగతి తేలీకపోతే కదా.

అందుకనే అతని కోర్కెని కాదనలేదు. సరికదా 'నీ కోర్కె తీరుస్తానని' హామీ ఇచ్చారు. ఆ కుర్రాడి మనస్సు కాస్తంత స్థిమిత పడింది. సంతోషంతో గెంతులు వేసింది. ఐతే బాబావారు వో షరతు పెట్టారు.

'నువ్వు నా మాట వింటావా? నేను చెప్పిన ప్రకారము చేస్తావా,' అని అడిగారు. 'నేను చెప్పినట్లు చేస్తానంటే నీ కోర్కె తీరుస్తాను', అన్నారు. 'ఏమిటా షరతులు బాబా?'

'మనస్సు పెట్టి చదువుకో, నోరు విప్పకు. మౌనం పాటించు'.

ఎస్పేందియర్ కోరికా తీరింది. అతగాడిని పరిష్యా నుంచి ఏ వుద్దేశంతో తీసుకువచ్చారో ఆ లక్ష్యమూ నెరవేరింది.

రెండు రోజుల తర్వాత, అంటే, ఆగస్టు 10వ తేదీన, బాబా వారు, సద్గురువుల పనితీరు వివరించారు. గాంధీ మహాత్ముడి గురించి మాట్లాడుతూ, ఆయనకు మరో



మూడు జన్మలెత్తితేనే కానీ భగవత్ సాక్ష్యాత్కార భాగ్యము కల్గదని స్పష్టము చేసారు.

సద్గురువుల గురించి బాబా వొక ఆసక్తికరమైన సంగతి చెప్పారు.

'ఆ మహనీయుల సత్తా మీకు తెలియదు. మీ కళ్ళకు కనిపిస్తున్న వాళ్ళ ఆకారము బట్టి, వాళ్ళ చేతల్ని అట్టి, సద్గురువుల గొప్పతనాన్ని అంచనా వేయకూడదన్నారు.

'కృష్ణుడి సంగతే తీసుకోండి. అర్జునిడికి కురుక్షేత్రంలో ఏమి చెప్పాడు? యుద్ధము చేయమన్నాడు. బంధువులను వూచకోత కోయమన్నాడు. ఇంకా చెప్పాలంటే కౌరవుల పైకి అర్జునిడిని పురికొల్పాడు. ఎందుకోసం? దుష్ట శిక్షణ కోసం! ధర్మ సంస్థాపన కోసం! అవునా? బంధువులను చంపడము తప్పుకాదా అనవచ్చు. మీకో సంగతి చెప్పనా. పిచ్చి ఎక్కిన కుక్క ఏమి చేస్తుంది. నలుగురిని కరుస్తుంది. మరి దాన్ని ఏమి చేయాలి. చంపేయాలి. అలా చేయటము తప్పా? తప్పు కాదు కదా. పిచ్చి కుక్కని చంపటం దానిపైన కనికరము చూపించినట్లే. ఇది ఎట్లాగ అంటే పిచ్చి కుక్క ఎవర్ని కరచినా వాళ్ళ సంస్కారాలు దానికి వస్తాయి. ఆ సంస్కారాల వలలో పడికొట్టుకొంటూ, మంచి జన్మలు ఎత్తలేదు. మరి చంపటం వల్ల పిచ్చి కుక్కకి విముక్తి దొరుకుతుంది', అని వివరించారు.

గాంధీ మహాత్ముడికి భగవత్ సాక్షాత్కారము ఎందుకు ఆలస్యం అవుతుంది? మహాత్ముడు దేశం కోసం పాటు పడుతున్నాడు కదా? ఈ ప్రశ్నలకు బాబా వారు జవాబు ఇచ్చారు. వచ్చే జన్మలో మహాత్ముడు బాగా కష్ట పడతాడని కూడా చెప్పారు. 'వచ్చే జన్మలో గాంధీ గారు చాలా కష్ట పడతారు. ఎందుకో తెలుసా? ఇప్పుడు ఆయన నిర్వహిస్తున్న రాజకీయ, సామాజిక ఉద్యమాల వల్లనే! గాంధీ గారి పిలుపుపై ప్రజలు కదిలి వస్తున్నారు. మద్యం దుకాణాలని పికెటింగు చేస్తున్నారు. ఇలానే అనేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మరి ఈ కార్యక్రమాలవల్ల ఎందరో ఇబ్బంది పడుతున్నారు. వాళ్ళ వుసురు, సంస్కారాల ప్రభావము గాంధీ గారి పైన పడుతుంధి. ఆనుచరుల సంస్కారాలు కూడా ఆయన్ని చుట్టుకుంటాయి. వచ్చే జన్మలో ఆయన్ని బాధిస్తాయి. ఇలా అలా కాదు, చాలా తీవ్రంగా, అతి దారుణంగా, ఐతే గాంధీ గారు

మంచి వుద్దేశ్యంతో తమ ఉద్యమాలను నడుపుతున్నారు కాబట్టి. ఆ ఫలితము వృధా పోదు. ఇప్పటినుంటి మూడో జన్మలో భగవత్ సాక్షాత్కారం లభిస్తుంది', అని బాబా పేర్కొనారు.

ఆ వేళ అంటే, ఆగస్టు 10వ తేదీ ఇరానీల ఉగాది. వాళ్ల కొత్త ఏడాది వేడుకలని ఘనంగా జరిపారు. స్కూలు పిల్లలకు ఆవేళ ఆటవిడుపు. పిల్లలు, మండలి వారు ఆటలు ఆడారు. ఉదయం ఎనిమిది నుంచి వో గంట సేపు అత్య-పత్య ఆడితే, పదిన్నర నుంచి పన్నెండు వరకు క్రికెట్ ఆడారు. సాయంకాలం మళ్ళీ క్రికెట్ ఆడారు. నాలుగు నుంచి సూర్యాస్తమయం వరకు అంటే ఆరింటి వరకు ఆడారు. బాబా కూడా క్రికెట్ బ్యాట్ పట్టరావేళ.

చీకటి పడుతుంటే, అందరూ, బస్సులో అహ్మద్‌నగర్‌కు వెళ్ళారు. అక్కడ ఖుస్రూగారి ఇంట్లో జరిగిన ఇరానీ ఉగాది వేడుకల్లో పాల్గొని, విందుభోజనం చేసి తిరిగి వచ్చారు. భోజనంతరం, బాబా వింటారని రేడియో పెట్టారు. పాటలు వస్తున్నాయి. బాబాకు పాటలంటే ఇష్టం కదా. కాని పాటల కంటే రణగణ ధ్వని బాగా ఎక్కువ వినిపించింది. వర్షాకాలం కదూ మీడియం వేవ్‌లో రేడియో ప్రసారాలు సరిగ్గా రావటము లేదు.

ఆగస్టు 11న రమ్జూ స్వగ్రామము, తెలేగావ్‌కి పరుగెత్తాడు. భార్యకు సుస్తిగా వుంది అని కబురు వచ్చింది. బాబాకి చెపితే వెంటనే ఇంటికి వెళ్ళమన్నారు. ఆ మర్నాడే, అంటే, 12వ తేదీన, పూనా నుంచి, ఘనీ, అబ్దుల్లా, జాఫర్, బాబూ సైకిల్ వాలా వచ్చారు.

పూనాలో శివాజీ కులం పెద్ద చర్చనీయాంశం అయిందిని చెప్పారు. ఆ మరాఠా చక్రవర్తి తురకవాడని కొందరు అంటున్నారని అన్నారు.

ఈ మాటలు వింటూనే బాబా చిరునవ్వు నవ్వారు. శివాజీ తురకవాడు కాదన్నారు. శివాజీ మొఘల్ రక్తంతో పుట్టలేదు కానీ ఇప్పుడు పార్శీ రక్తంతో పుట్టాడు', అని వ్యాఖ్యానించారు.

యుద్ధం గురించిన ప్రస్తావన రాగానే, బాబా, యుద్ధం త్వరలో రాబోతోంది అన్నారు. 'ఈ పోరు భయంకరంగా జరుగుతుంది. యుద్ధ సన్నాహాలు ముమ్మరముగా జరుగుతున్నాయి. అప్పట్లో బెల్జియంకు పట్టిన గతే ఇప్పుడు పరిష్యాకు పడుతుంది. బ్రిటన్ కూడా బాగా నష్టపోతుంది. రష్యాది పైచేయి అవుతుంది' అని భవిష్య వాణి చెప్పారు.

ఆగస్టు పదమూడున మెహెరాశ్రమంలోని బ్రాహ్మణ పిల్లలకు ఉపనయనం చేశారు. ఆ వేళ బాబా వారే స్వయంగా ఆ పిల్లలకు స్నానము చేయించారు.





రెండు రోజుల తర్వాత పార్శీ పిల్లలకు వారి మతాచారం ప్రకారం, ఉపనయనం అంటే నవజ్యోత్ జరిగింది. వాళ్ళని, బువా సాహెబ్,బైదుల్, చాన్‌జీ, రుస్తుం, నగరుకు తీసుకువెళ్ళి, అక్కడి అగ్ని దేవాలయంలో నవజ్యోత్ వేడుకని సంప్రదాయసిద్ధముగా జరిపించారు.

ఆ వేళ పార్శీలకు పండగరోజుకూడా. ఖోర్దాద్ సాల్ అని జోరాష్ట్రియన్ మత ప్రవక్త జోరాస్టరు పుట్టినరోజు పండగ చేసుకొంటారా వేళ. జోరాస్టరు జన్మదిన వేడుకలను ఘనంగా చేశారు. ఐదు రోజుల తర్వాత కృష్ణాష్టమి వచ్చింది. కృష్ణ జయంతిని కూడా అంతే ఘనంగా జరిపారు.

నేడు మెహెరాబాద్ కొండపైన మనము చూస్తున్న మెహెరుని సమాధి నిర్మాణానికి శ్రీకారం 1927 జూన్ నెలలోనే జరిగింది. వో గదిని కట్టమని బాబా ఆదేశించారు. వెంటనే తడికలతో, రేకులతో చిన్న గతి తయారైంది. తలుపు, కిటికి తూర్పు వైపున పెట్టించారు. జూలై నెలాఖరున ఆ గదిలో వో గొయ్యిని త్రవ్వండి అని బాబా చెప్పారు. ఆరు అడుగుల పొడవు, నాలుగు అడుగుల వెడల్పు వుండాలి అన్నారు. లోతు ఆరు అడుగులు వుండాలన్నారు.

ఈ గోయ్యిని ఎందుకు త్రవిస్తున్నారో బాబా చెప్పలేదు. ఎందుకు, ఏమిటి అని ఎదురు ప్రశ్నలు వేయటం అలవాటు లేని మండలి వారు, బాబా అజ్ఞా ప్రకారం గొయ్యి త్రవ్వారు.

కొద్ది రోజులుపోయాక గొయ్యిలోకి దిగడానికి వీలుగా మెట్లు పెట్టించారు. గొయ్యి పూడిపోకుండా లోపల నాలుగు ప్రక్కలా రాళ్ళు, సున్నంతో గోడ కట్టారు. చెక్క మూత పెట్టారు. దరిమిలా, మరికొద్దిరోజుల తర్వాత ఆ గది గోడలని కూడా రాళ్ళు, సున్నంతో కట్టారు. ఇప్పుడు రెండు కొత్త కిటకీలు పెట్టారు. ఒకటి పశ్చిమానికి తెరుచుకొంటే, రెండో కొత్త కిటికీ ఉత్తరానికి తెరుచు కొంటుంది.

ఈ కిటికీల్లో నుంచి చూస్తే మెహెర్ ఆశ్రమము పిల్లల ఆటస్థలం కనిపిస్తుంది. తూర్పు కిటికి దగ్గర ఒక వేదిక కట్టారు. ఇది ఎవరి కోసం? స్కూల్ పిల్లల కోసం. బాబా దర్శనార్థం వచ్చే వాళ్ళ కోసం. బాబా కిటికి ముందుకు వచ్చి తమ సందేశం వినిపిస్తుంటే, వీరంతా వేదికపైన కూర్చొని బాబా మాటల్ని శ్రద్ధగా వినడానికి వీలుగా వేదికను కట్టారు. అన్ని కిటికీలకు దోమతెరలను బిగించారు.

ఈ గదికి మండలి వారు వో ముద్దు పేరు పెట్టారు. అది ఏమిటో తెలుసా పాఠక మహాశయా? వాళ్ళు పెట్టిన ముద్దు పేరు- **గొయ్యిగది**. లోపల గొయ్యి వుంది కాబట్టి దీనిపేరు ఖచ్చితంగా గొయ్యిగదే నన్నారు.

ఈ గొయ్యి గదే బాబా వారి సమాధి స్థలం అని వాళ్ళు వూహించలేకపోయారు. ఈ సంగతి వాళ్ళకి చాలా ఏళ్ళ తర్వాత తెలిసిందిట.

1927 ఆగస్టు 16వ తేదీన బాబా వారి బస గొయ్యిగదిలోకి మారింది. అప్పటినుంచి, బాబా వారు చాలాసార్లు అక్కడ ఏకాంతవాసం  చేశారు. ఒకోసారి నెలల పర్యంతం అందులో  వున్నారు.

గత నెల రోజులుగా మెహెరాబాద్‌లో ఒక సన్యాసి వుంటున్నాడు. ఇతను సాయిఖేడ్ అన్న వూరి నుంచి వచ్చాడు. పెద్ద వయసు లేదు. కుర్రాడు అంటే సరిపోతుంది. భగవంతుడిని చూపించవా అని బాబావారిని అడిగాడు. బాబా సరే అన్నారు.

'నేను చెప్పినట్లు తు.చ. తప్పకుండా ఐదు, ఆరు నెలలు చేయాలి. రోజూ ఓం మంత్రాన్ని జపించాలి. భోజనం చేసేటప్పుడు, నిద్రపోతున్నప్పుడు తప్ప, ఎప్పుడూ నీ పెదవులపై ఓం నామం పలకాలి. గట్టిగా కాదుసుమా. నెమ్మదిగానే నామోచ్చారణ చేయాలి. ప్రక్కవాళ్లకి కూడా నీ నామోచ్చారణ వినిపించకూడదు. నామ జపం అలవాటు ఐతే శ్రమ అనిపించదు'. అని బాబా వారు అన్నారు. చిత్తం స్వామి అన్నాడా సాధువు.

రెండు వారాలు గడిచాయి. బాబా కొత్త వుపదేశం ఇచ్చారు. 'ఈవాల్టి నుంచి పాక్షికంగా ఉపవాసము వుండు. 24 గంటల కోసారి ఎంగిలి పడు. మధ్యలో మంచి నీళ్ళు త్రాగవచ్చు', అని ఆదేశించారు. ఇలా నేను చెప్పిన ప్రకారంగా చేయకపోతే మెడపెట్టి గెంటేస్తానని హెచ్చరించారు. ఎక్కడా నీకు నీడ దొరకకూడదని శపిస్తాను అని బెదిరించారు. 'అబ్బే! నేను మీరు చెప్పిన ప్రకారముగానే చేస్తా' నన్నడా సాధువు.

ఈ కుర్రసాధువు అలవాట్లు వింతగా వుండేవి. చీకటి పడుతూండగానే నిద్రలోకి జారుకోనేవాడు. అర్థరాత్రి, మండలి వారు మంచి నిద్రలో వున్నప్పుడు, లేచి ధ్యానముద్రలో కూర్చోనేవాడు. ఓం, ఓం అంటూ, ఓం నామ జపం మొదలు పెట్టేవాడు.

పగలు అంతా వొళ్ళు హూనమయ్యేలా పనిచేసేవారేమో, మండలి వారికీ ఇతని పద్ధతి ఇబ్బందికరంగా తయారైంది. ఏమి చేయాలో ఎవరికి పాలు పోలేదు.

రమ్జూకి వో తుంటరి ఆలోచన వచ్చింది. వెంటనే తన ప్లాన్ అమలు చేశాడు. సాధువు మహాశయుడుకి పోటీగా తానూ కూడా నామ జపం మొదలుపెట్టాడు.

సాధువుగారు 'ఓం' అని గొంతు ఎత్తి అంటూంటే, మన రమ్జూ అంతే స్థాయిలో 'మర్ఫోం' అనసాగాడు.

సాధువుకు చిర్రెత్తుకొచ్చింది. నాకు పోటీగా చేస్తున్నడా, నన్ను ఆట పట్టిస్తున్నడా అన్న ధర్మ సందేహంలో పడ్డాడు. తెగ మధన పడ్డాడు. ఆ రాత్రి అంతా ఇద్దరూ మంత్రోచ్చారణలో పోటీ పడ్డారు. ఇంతకూ ఆ వేళ ఏ వేళ అని కదూ మీ ప్రశ్న పాఠక





మహాశయా? ఆ వేళ ఆగస్టు 25వ తేది.

మరి 'మర్ఫోం' అంతే అర్థం ఏమిటీ? ఆ మాటకు అర్థం గట్టికేక. రమ్జూ చేసింది అదేగా.

ప్రొద్దుటే ఆ సాధువుకు మరో ఎదురు దెబ్బ తగిలింది. టీ త్రాగుదామని వంట గదికి వెళ్ళాడు. అక్కడ ఏమైందోగాని. ఘర్షణ పడ్డాడు. అంతే ఇహ వుండలేను. నేను పోతున్నాను  అన్నాడు.

ఈ మాట విన్న బాబా ఆశ్చర్యపడ్డారు. 'నీకు ఏమైంది? దేవుడిని చూపించమని కదా అడిగావు. ఆ కోర్కె తీరకుండానే వెళ్ళిపోతున్నావే అని అడిగారు.

సాధువు మండి పడ్డారు.

'ఇదీ ఒక ఆశ్రమమేనా. మోసగాళ్ళు. పోకిరిగాళ్ళు కొంప ఇది. నీ శిష్యులనే నువ్వు సన్మార్గంలో పెట్టలేకపోయావు. నువ్వు నాకు బ్రహ్మైక్యం ఎలా సిద్ధింపచేస్తావు? నీ శిష్యులతో విసిగి వేసారిపోయాను. ఇహ నేను ఈ ఆశ్రమంలో వుండలేను బాబు. నా దారిని నే  పోతున్నా', అన్నాడు.

బాబా నచ్చచెప్పడానికి ప్రయత్నించారు. 'ఇక్కడే వుండు. నీకేమి ఇబ్బంది రాదు అన్నారు. ఆతను తన పట్టు వదల్లేదు. ఇహ లాభం లేదని, అతన్ని ధునివాలా బాబా దగ్గరకు వెళ్ళమని చెప్పారు. అలాగేనంటూ కళ్ళ నీళ్ళుపెట్టుకొంటూ వెళ్ళిపోయాడు.

బాబా మండలి వాళ్ళని చివాట్లు పెట్టారు. ఇలేగేనా కొత్త వాళ్ళతో ప్రవర్తించేది అని నిలదీశారు. రమ్జూని ఐతే బయటకు గెంటేసినంత పనిచేశారు. 'నీ మూటాముల్లె సర్దుకో. ఇక్కడినుండి వెళ్ళిపో' అన్నారు. వొక గంట సేపు వాతావరణం ఉద్రిక్తంగా మారింది. రమ్జూని పంపేస్తారనే అందరూ అనుకొన్నారు.

కాసేపు అయ్యేక, రమ్జూని బాబా పిలిచేరు. అతను బాబా సమక్షానికి వచ్చాడు. తల దించుకొని  నిలబడ్డాడు.

'జరిగింది మర్చిపో. మర్ఫోం అని వినగానే, తన ధ్యానానికి భంగము కలుగుతోంది. అనుకోనేవాడు బ్రహ్మైక్యం ఎలా పొందగలడు. భగవత్ సాక్షాత్కారం ఎవరికీ దొరుకుతుందో తెలుసా? చాకుతో గొంతుకోస్తున్నా ఆనందంగా చనిపోగల ధీరోదాత్తులకే ఆ అదృష్టం దొరుకుతుంది. ఇది సరే కానీ మీరు బయటి వాళ్లతో సభ్యతగా మసలుకోవాలి. ముఖ్యంగా ఆధ్యాత్మిక చింతనతో ఇక్కడికి వచ్చే వాళ్ళు మీ ప్రవర్ధన చూసి షాక్ తింటారు. వాళ్ల కళ్ళకి మీరు పోకిరీ వాళ్లలాగ కనిపిస్తారు. ఆధ్యాత్మికత వైపు కొద్దోగొప్పో మొగ్గిన వాళ్లతో చాల జాగ్రత్తగా వ్యవహారించాలి సుమా. మర్చిపోకండి', అని బాబా అన్నారు.

***(సశేషం)***

# బాటసారులు

కరీమ్‌బాబా జలాలీ మస్తుకుండవలసిన అన్ని లక్షణములు పూర్ణముగా కలిగి వుండెను. గొలుసుకట్టుగా ధూమపానము చేయుట, ఇనుపముక్కలు దేహమునందు ధరించుట ఇత్యాది ఇత్తేఫాకి గుణములుకూడా అతడు కలిగియుండెను. మొదటి సారిగా బాబా అతనిని 1940 జూన్‌లో కలకత్తాలో కలుసుకొనిరి. అతడు రోడ్డు ప్రక్క మనుష్యులు నడిచే గట్టుమీద గోడకు జేర్లబడి కూర్చొనియుండెను. చాలా మురికిగుడ్డలు కట్టుకొనియుండెను. పాతడబ్బాలు, చింకిపాతలు మొదలయినవి అతనిచుట్టు ఉండెను. వంకరపోయిన సన్నని ఇనుపతీగలు అతని మెడకు చుట్టుకొని యుండెను. కాళ్ళకు చేతులకు చినిగిన పాత గుడ్డ పేలికలు కట్టుకొనెను. చేతి వ్రేళ్ళకు గోళ్ళు పోడవుగా పెంచుకొనెను. అతని తలవెంద్రుకలు గడ్డము ఒత్తుగా నల్లగా మురికితో కూడుకొని జడలుకట్టి యుండెను. ఇంత అసహ్యాకరమైన పరికరములతో కూడుకొనియున్నను దేహము మలిన భూయిష్టముగానున్నను అతని స్ఫురద్రూపము నిశితకృపాణములవలె ప్రకాశించు అతని దృక్కులు మిగిలినవన్నిటిని మరపింపజేయుచుండెను. ఆ పరిసరములలోనే ఆరు సంవత్సరములనుండి శీతవాతాతప వర్షములకు గురియై కరీంబాబా అక్కడ కూర్చొనియుండెనని చెప్పిరి. బాబా అతనిని గాంచినపుడు అతనికి ఆహారముపెట్టి కావలసిన సిగరెట్లు ఇచ్చిరి. నాలుగయిదు పర్యాయములు బాబా అతనిని కలిసికొనిరి. కలకత్తా మహానగరమునకు కరీం బాబా ఆధ్యాత్మిక రక్షకుడని బాబా వివరించిరి.

ఆ సంవత్సరంలోనే జూలై నెలారంభంలో బాబా తమ మండలివారితో మూడు వారములుండుటకు **రాంచి** వెళ్ళిరి. రాంచి కలకత్తాకు వాయువ్యంగా రెండు వందలమైళ్ళ దూరములో బీహారురాష్ట్ర మధ్యమందున్న రాతి పీఠభూమిపైనున్నది.

రాంచిలో మస్తులకొరకు బాబా ఒక చిన్న ఆశ్రమము నెలకొల్పిరి. దీనిని గురించి ముందు ఇంకా వివరములు తెలిపెదము. బాబావారి మండలివారు వచ్చి వారిబసలో విడిది చేసిన ఒకటి రెండురోజుల తరువాత కలకత్తా నుండి కరీంబాబాను రాంచికి తోడ్కొనివచ్చుటకై కాకా పంపబడెను.

కొద్దివారముల ముందు కరీంబాబాను మొదట బాబా కలిసినపుడు కలకత్తాకు బాబాతో కాకాకూడా వెళ్ళియుండెను. అందువలన తనకు నియోగించిన పని ఎంతటి బృహత్కార్యమో కాకాకు బాగా తెలియును. ఆరు సంవత్సరాలుగా స్థిరనివాసముగా ఉన్న





తన ఉనికిపట్టును వీడి తనతో ఏదోవిధంగా మభ్యపెట్టి ఆ పెంకిఘటాన్ని తీసికొని రావడం సామాన్యవిషయం కాదుగదా.

ఇతరులందరికంటె బాబాకొరకు మస్తు కార్యక్రమంలో ఎక్కువ పనిచేసిన కాకా. బైదుల్‌లు అంతగొప్ప మస్తును బాబా యొక్క కటాక్షముచేతనే జయప్రదంగా తాము వశపరచుకొని తీసుకొనిరావడం జరుగునని విశ్వసించుచున్నారు. తమ గురువు వద్దనుంచి అధికారపత్రముల గొనిన రాయబారివలె ధైర్యముతో తాము వ్యవహరించెదరు. అప్పుడు వారిద్వారా ఒక ఆధ్యాత్మిక శక్తి ప్రవహించి యిష్టము లేకపోయినను ఆ మస్తును వారితో బయలుదేరుటకు ప్రోద్బలం గావించును.

కాకా కలకత్తా చేరిన వెంటనే తన సామాను ఒక హొటలులో పడవేసి తను వచ్చినపనికై బయలుదేరివెళ్ళెను. తనతో రావలసిందని మొదటిసారి కాకా అడుగగా కరీం బాబా ఒక చిన్న నవ్వుమాత్రం నవ్వి ఊరకుండెను. అప్పటికి కాకా వెళ్ళిపోయి ఒక కఫ్నీని (పాదాలనంటే ఒక పొడుగు చొక్కా) ఒక లుంగీని కొనెను. ప్రక్కనున్న ఒక హొటలులో ఇద్దరు మహమ్మదీయులతో చెప్పి తనకు మద్దతుగా ఉండుటకు ఏర్పాటుచేసి దగ్గరలోనే ఒక విక్టోరియాను (గుఱ్ఱబ్బండి) నిలబెట్టెను. బొంబాయి కలకత్తా నగరాలలో మెటారుటాక్సీలు లేని కాలమునుండియు, భారతదేశమునందలి ఇతర పట్నములలో నుండే టాంగాలు, జట్కాలు, ఎక్కాల లనెనే ఈ విక్టోరియాలు ఉపయోగపడుతూ ఆ పాతకాలమును జ్ఞాపకముచేయుబండ్లు.

కాకా తను కొన్నటువంటి కఫ్నీ లుంగీ తీసుకొనివచ్చి మొదట కరీంబాబా ఆ పాతగుడ్డలు వదిలేసి ఈ క్రొత్తబట్టలు ధరించవలసినదని అడిగెను. కరీంబాబా ఆశ్చర్యపడి తృప్తి కనపరిచి లేచినిలబడి ఏమియు అనకుండా బహిరంగంగా వీధిలోనే దుస్తులు తొడిగించుకొనెను.

కలకత్తాలో కరీంబాబా ప్రసిద్ధుడే, కొద్దిమంది ధనికులకు ఆఫీసు, యిల్లు క్లబ్బులకుమాత్రం తిరుగుచుండే ఉన్నతవర్గాలవారికి తప్ప మధ్యకుటుంబాలవారికి బీదవారికి కరీంబాబా అంటే చాలా గౌరవముండెను. అందువలన కాకా యొక్క చర్యలు జనాకర్షణగావుండి కరీంబాబా నూతన వస్త్రధారణచేసి ఠీవిగా విరాజమానుడై నిలబడేసరికి వంద జనం ఇదంతా చూచుటకు మూగిరి. కరీంబాబా చపల చిత్తమెట్లుండునోయని యనుమానముతోనున్న కాకా ఈ జనము అల్లరిచేయకుండా ఉండగలరని ఆశించుచుండెను. అటువంటి మస్తులు ఆయా స్థలములలోని వారల భౌతిక ఆధ్యాత్మిక సంపద వారి కరస్థముగా నుండునని సాధారణముగా ప్రజలు నమ్ముచూ ఆ మస్తుల నెంతో గౌరవముతో చూచుచుందురు. *(సశేషం)*

# యోగభ్రష్టులు

- ఎ.యస్.ఆర్.మూర్తి, నంద్యాల.

యోగభ్రష్టులనగా గత జన్మలో ఆధ్యాత్మికంగా కొంత సాధన చేసి ఆ తరువాత ఆ సాధనను విరమించుట అని చెప్పుకోవచ్చు. వారు వచ్చే జన్మలో వారి యొక్క అదృష్టాన్ని బట్టి తగిన సాధన చేస్తారు. ఇటువంటి వారిని యోగభ్రష్టులు అని అంటారు. మన మెహెర్‌బాబా ప్రేమికులలో కూడా యోగభ్రష్టులున్నారు. ఇలాంటివార్ని నిజంగా దురదృష్టులని చెప్పుకోవాలి. చాలాకాలం బాబాతో గడిపి మెహెర్‌బాబా గ్రంధాలను చదివి ఆ తరువాత బాబాను విడచిపెట్టి వేరొక గురువును వీరు ఆశ్రయిస్తున్నారు.

నవంబరు నెల పత్రికలో 'విజయవాడలో సహవాస్' అనే వ్యాసం ప్రచురించారు. ఆ వ్యాసంలో శ్రీ లక్ష్మీనాధరావుగారు భీమవరంలో కాలేజీలో ప్రిన్సిపాల్‌గా పనిచేసినట్లు, వారు శ్రీమన్నారాయణ అనే కాలేజి లెక్చరర్ ద్వారా మెహెర్‌బాబా గురించి తెలుసుకొన్నట్లు వ్రాయడం జరిగినది. శ్రీ లక్ష్మీనాధరావుగారు, వారి కుటుంబ సభ్యులు ఎంతో అదృష్టవంతులు.

ఇకపోతే శ్రీమన్నారాయణ, ఎవరైతే శ్రీలక్ష్మీనాధరావు గారికి బాబా గురించి తెలియచేసారో వారు బాబాను విడచిపెట్టుట జరిగినది. శ్రీమన్నారాయణ గారి కుమారుడు పాలకొల్లులో పోస్టుమాష్టరుగా పని చేసియున్నారు. వారు రెండు సార్లు మెహెర్‌బాబా వార్ని దర్శించుకొన్నట్లు, మరియు బాబా శరీరమును విడచి తరువాత, బాబా యొక్క దివ్య సమాధిని దర్శించినట్లు తెలియచేసారు. అంతేకాక తమ తండ్రి గారు బ్రతికివున్న రోజులలో బాబా భజన కార్యక్రమములు తమ యింట్లో జరుగుతుండేవని తెలియజేసారు. వారింట్లో బాబా విరచిత భగవద్వచనం, మానవాళికి సందేశం, ప్రవచనములు వున్నట్లుగా చెప్పారు. మెహెర్‌బాబా శరీరమును విడ్చిపెట్టిన తరువాత, శ్రీమన్నారాయణగారు, వారి కుమారులు కలసి, వొక బ్రతికియున్న సద్గురువు కావాలనే వుద్దేశ్యంతో, శ్రీరామచంద్ర మహారాజు గారి వద్ద శిష్యులుగా చేరినారు. శ్రీరామచంద్ర మహారాజు గారి సంస్థానం ఉత్తర ప్రదేశ్‌లో వుంది. వారు ధ్యానయోగం తమశిష్యులకు వుపదేశిస్తారు. అందుకే బాబా అంటారు–

**"శాస్త్రీయ జ్ఞానం వల్ల వుపయోగములేదు. ప్రేమ శాస్త్రము జ్ఞానం కంటే గొప్పది. ప్రేమకంటే సర్వసమర్పణ గొప్పది.**

**అన్నిటికంటే మెహెర్‌బాబా కొంగును చిట్టచివరివరకు పట్టుకొనుట, అత్యుత్తమం".** ●





# నిజాయితీ

- ఎ.యస్.ఆర్.మూర్తి, నంద్యాల.

ఆ కాలంలో అనగా, 1963వ సంవత్సరంలో శ్రీకాకుళంలో కొంతమంది బాబా ప్రేమికులు వుండేవారు. వారిలో ముఖ్యమయిన వారు శ్రీ వి.వి. ప్రసాదరావు గారు (వారు బాబాను దర్శించిన ధన్యజీవులు. వీరికుమారులు కూడా బాబాను దర్శించుట జరిగినది) శ్రీ అరవల తిరుపతిరావు, పాలురి సాంబమూర్తిగారు, మరియు ఆడక్కి హనుమంతరావుగారు. వీరందరు కలిసి, ఆడక్కి హనుమంతరావు గారి బియ్యపు మిల్లులో ప్రతి ఆదివారం సమావేశం అవుతూ వుండేవారు. శ్రీ మందు కృష్ణమూర్తిగారు హార్మోనియం వాయిస్తూ వుండేవారు. అప్పట్లో యింకా శ్రీకాకుళంలో మెహెర్‌బాబా సెంటరు నిర్మాణం కాలేదు.

ఒకసారి మెహెరాబాదు నుండి, అంటే 1963వ సంవత్సరంలో, రిప్ బావ్‌మేను, మరియు అమరసింగ్ సైగల్ శ్రీకాకుళం రావడం జరిగినది. అప్పట్లో అమరసింగ్‌సైగల్ ప్రముఖ రాజకీయ నాయకుడు మరియు కాంగ్రెస్ యం.పి. కూడా. బాబా వాణిని తరచు పార్లమెంటులో వినిపిస్తూ వుండేవారు. రిప్ బావ్‌మేను ప్రముఖ బాబా ప్రేమికుడు. వారిద్దరు కలిసి బాబా గురించి శ్రీ హనుమంతరావు గారి మిల్లులో ఉపన్యాసం యివ్వడం జరిగినది.

ఆ తరువాత శ్రీ సాంబమూర్తి గారు వారిద్దరినే విశాఖపట్టణం బాబా సెంటర్ పంపడం జరిగినది. వారితోబాటు శ్రీ సాంబమూర్తి గారు కూడా తోడుగా వెళ్ళారు.

శ్రీ సాంబమూర్తి గారి కుమార్తె, వారి అల్లుడు విశాఖపట్టణంలో వుంటున్నారు. శ్రీ సాంబమూర్తి గారి వుద్దేశ్యంలో బాబా ప్రేమికులతో కల్సి ఓమారు విశాఖపట్నం వెళ్తే, అలా కూతుర్ని అల్లుడ్ని కూడా చూసినట్లవుతుంది కదా, ఉభయతారకంగా అని విశాఖపట్టణం వెళ్ళడం జరిగింది.

అయితే, ఈ విషయంలో తనకు కొంత స్వార్ధముంది కదా అని శ్రీ సాంబమూర్తి భావిస్తూ ఆ తరువాత మెహెర్‌బాబాకు తాను చేసింది వున్నదివున్నట్లుగా వుత్తరం రాశారు.

బాబా కూడా వెంటనే జాబురాసారు ఏమనంటే?

" శ్రీ సాంబమూర్తి కనుక నిజంగా నా పని చేసినట్లయితే అతనికి నా ఆశీస్సులు" అని క్లుప్తంగా అన్నారు. ఈ విషయాన్ని శ్రీ సాంబమూర్తి గారు శ్రీకాకుళం మెహెర్‌బాబా సెంటరులో తరుచు చెప్తువుండేవారు. ●

# శిరస్సు-శిరోజములు

***సేకరణ- శ్రీమతి తప్పెట్ల ఉదయలక్ష్మి, విశాఖ***

మెహెరాజాద్‌లో బాబా సూచన మేరకు ఏరుచ్ **"శిరస్సు-మరియు శిరస్సుపై శిరోజములు"** అనే విషయము చదివి వినిపించారు. భగవంతుడు అనంతమైన సత్యము. అదే విధముగా ఈ విశ్వమంతా అనంతమైన మాయ. ఈ రెండింటిలోని అనంతత్వము ఒక్కటి మాత్రము కాదు. భగవంతుడు ఏకైక అనంతుడు. అనంతమైన భిన్నత్వమును కల్గిఉన్నది మాయ. ఏ విధముగా భగవంతుడు అనంతమైన ఏకత్వాని కల్గి ఉంటాడో, అదేవిధముగా మాయ అనంతమైన ద్వందాన్ని కల్గిఉంటుంది. భగవంతుడు ఎల్లప్పుడూ ఉన్నాడు. కానీ అతనితోపాటు మాయ మాత్రము ఉండదు. భగవంతుడు ఆది, అంతము లేనివాడు. కాని మాయ- మాయలోనే పుట్టి, మాయలోనే నశిస్తుంది. ఈ అనంతమైన మాయలో ఎన్నో సూర్యచంద్రులు, లెక్కలేనన్ని నక్షత్రములు, గ్రహములు, లెక్కకు మించిన అనేకమైన ప్రపంచములు ఇమిడి ఉన్నాయి.

ఈ మొత్తము సృష్టి అంతా ఈ అనంతమైన మాయలో పరిభ్రమిస్తూనే ఉంది. ఉదాహరణకు ఒక వ్యక్తి యొక్క శిరస్సు, శిరోజములతో పూర్తిగా కప్పబడిఉంటుంది. ఆ తల వెంట్రుకలను పూర్తిగా తీసి వేసినప్పటికి, అవి తిరిగి రావడము జరుగుతుంది. ఈ కేశములు పూర్తిగా పోయి తల- బట్టతల అయినప్పటికి ఇక్కడ మాయమైమయ్యేవి కేవలము 'నీలాలు' మాత్రమే. ఎచ్చట ఉండే శిరస్సు అచ్చటే ఉంటుంది. శిరస్సుతో ఈ తలనీలాలను పోల్చినట్లయితే- సంఖ్యాపరముగా అసంఖ్యాకముగా ఉన్నప్పటికీ, విలువపరముగా శూన్యము మాత్రమే. అవి ఉన్నా లేకున్నా శిరస్సుకు మాత్రము ఎటువంటి భేదము ఉండదు. వాటికున్న విలువ అలంకరణ, ఆకర్షణకు స్థానం మాత్రమే. అదే విధముగా ఒక వ్యక్తిలో ఉత్పత్తి అయ్యే అపరిమితమైన ఆలోచనలను, ఆ వ్యక్తి శిరస్సుపై ఉత్పన్నమయ్యే అసంఖ్యాకమైన శిరోజములతో సరిపోల్చవచ్చును. మనస్సు అనేకమైన ఆలోచనలను తనలో ఇముడ్చుకొనగల్గే సామర్థ్యమును కల్గిఉంది. ఒక మనిషి తన మనస్సుద్వారా శక్తినిగానీ, ఉత్తమ భావాలను పొందగల్గుతాడు. భగవంతుడే సత్యము అని తెలుసుకొనడానికి, అతనిని మనస్సుతోనూ, శిరోజములను ఈ సృష్టితోనూ పోల్చిచూద్దాము. ఈ పోలికలలో శిరోజములకన్నా, అనంతమైన విలువకల్గినది మనస్సు మాత్రమే. అదే విధముగా నేను చెప్పేదేమంటే కేవలము భగవంతుడే అనంతమైన విలువకల్గినవాడు. ఈ శిరోజములకు ఎటువంటి విలువ ఉందో, అదే విలువ సృష్టి మొత్తము కల్గిఉంది. వెంట్రుకలకు అబద్ధపు ఆకర్షణ, విలువ ఏ విధముగా ఉందో- సృష్టి సైతము మాయలోనే ఊగిసలాడుతున్నది.





# మెహెరాబాద్‌లో ఆంధ్రుల అతిథి గృహం



మెహెరాబాద్‌లో ఆంధ్రుల కోసం ప్రత్యేకంగా నిర్మింప తలపెట్టిన అతిథిగృహం నిర్మాణపు పనులు చురుకుగా కొనసాగుతున్నాయని కార్యదర్శి/కోశాధికారి శ్రీ వై.ఎస్.రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అతిథిగృహం నిర్మాణ అంచనా వ్యయం సుమారు రు 30 లక్షలు పైగా ఉందన్న విషయం బాబా ప్రేమికులందరికీ విదితమే. కాగా, గత రెండునెలలుగా బాబా ప్రేమికులు సుమారు రు.11 లక్షలు విరాళంగా అందజేశారు. 2009 ఫిబ్రవరి/ మార్చి నెలకల్లా భవన నిర్మాణపు పనులు పూర్తిచేయ్యాలని సంకల్పించిన దృష్ట్యా, బాబా ప్రేమికులు త్వరితగతిన తాము ప్రేమతో అందజేయవల్సిన విరాళాలు ఏదేని జాతీయ బ్యాంకులో Crossed డిడి/ చెక్కుల రూపంలో శ్రీ వై.ఎస్.రావ్, Secretary cum Treasurer, Andhra Rest House పేరున పంపవల్సిందిగా విజ్ఞప్తి

బాబా ప్రేమికులు అందజేసే విరాళాల ఆధారంగా నిర్మించే ఈ బృహత్తర నిర్మాణంలో అందరూ తమవంతుగా సహకరించాలని, శ్రీ వై.ఎస్.రావు ఒక ప్రకటనలో కోరారు. నిర్మాణపు పనులు చురుకుగా కొనసాగుతున్నాయన్నారు.

## జీవిత సభ్యులు:

రూ.25,000/- ఆ పైన విరాళంగా అందించే ప్రేమికుల్ని జీవిత సభ్యులుగా నమోదు చేయాలని వారికి అతిథి గృహంలో వసతి ఏర్పాటు కల్పనలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సభ్యులు ప్రతిపాదనను ఆమెదించినట్లు శ్రీ వై.ఎస్.రావ్ తెలిపారు.

కాగా, బాబా ప్రేమికులు జీవిత సభ్యులుగాను, లేదా వారి స్థోమతను బట్టి తగిన ఆర్థిక సహాయం మరిక జాగుచేయక తక్షణం తగిన రీతిన స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు: శ్రీ వై.ఎస్.రావ్, 09848111671, 9011751910 సంప్రదించగలరు.

# మా మాటలు

## వివాహాలు

శ్రీ కాకి సాయిబాబా, శ్రీమతి రత్న రమాదేవిల ద్వితీయ పుత్రుడు చి॥ కల్యాణ్ రామ్ వివాహము చి॥ల॥సౌ॥ నాగ వెంకట శ్రీహరి ప్రత్యూషతో విశ్వనాథ భర్తియా కళ్యాణ మండపం, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ప్రక్కన, అగ్రహారం, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలో 11.12.2008, గురువారం జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

•••

శ్రీ కుప్పిలి సదాశివరావు& శ్రీమతి రమాకుమారిల ఏకైక పుత్రిక చి॥ల॥సౌ॥ మెహెర్ వాగ్దేవి వివాహము చి॥ ప్రదీప్ కుమార్(నాని)తో టి.టి.డి. కళ్యాణ మండపం, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నలో 12.12.2008, శుక్రవారం జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

•••

శ్రీ పొలిశెట్టి విలాస్, శ్రీమతి సువర్ణల ఏకైక పుత్రిక చి॥ల॥సౌ॥ కపిల వివాహము చి॥ శ్రీనివాస్‌తో శ్రీ రాజరాజేశ్వర గార్డెన్స్, మంచిర్యాల్ రోడ్, నిర్మల్, ఆదిలాబాద్‌లో 12.12.2008, శుక్రవారం జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

## కామారెడ్డి సెంటర్‌లో

కామారెడ్డి సెంటర్‌లో బాబా జన్మదినోత్సవ సందర్భంగా నవంబర్ 3 నుండి నగర సంకీర్తన జరుగుతున్నది. నేటికి 25 రోజులు అయినాది. ప్రతి రోజున 150 మందితో పురుషులు, స్త్రీలు, పిల్లలు కలిసి క్యాండిల్స్‌తో నగర సంకీర్తన పెద్ద ఎత్తున జరుపుతున్నాము. –

## విశాఖ

విశాఖపట్నములోని ద్వారకానగర్ 3వ లైన్‌లో గల మెహెర్‌ప్లాజాలో గల అవతార్ మెహెర్‌బాబా సహవాస కేంద్రములో 19.10.2008 నుండి బాబా ప్రేమికులచే అవతార్ మెహెర్‌బాబా స్టడీ సర్కిల్ ప్రారంభించడమైనది. ప్రతీ నెలా మొదటి 3వ ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి 7.30 ని॥లవరకు స్టడీ సర్కిల్ అనంతరం బాబా ప్రేమికులకు ఉచిత వైద్య సలహాలు, పరీక్షలు జరుపబడును.

**– డా॥ జి. సుందరరావు, పిల్లల వైద్య నిపుణులు**





## తణుకులో

16.11.2008న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణంలో శ్రీ పి.వి.ఎస్.ఎన్.శర్మ (రిటైర్డ్ ఇంజనీర్) గారి ఇంటివద్ద శ్రీ అవతార్ మెహెర్‌బాబా 9వ ప్రేమిక సహవాస్ జరిగినది. పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు, తాడేపల్లిగూడెం, కొవ్వూరు మరియు రాజమండ్రి నుండి బాబా ప్రేమికులు పాల్గొని, బాబాపాటలు, ఉపన్యాసాలు, బాబా నామం మొదలగు కార్యక్రమములు జరిగినవి. శ్రీ యు.బాపిరాజు సహవాస్ కార్యక్రమమునకు అధ్యక్షత వహించారు. తాడేపల్లిగూడెం (రామారావ్‌పేట్) సహవాస్ కేంద్రం అధ్యక్షులు డా॥ సారధి ఉపన్యాసం ఆకట్టుకున్నది.

శ్రీ యు. బాపిరాజు మాట్లాడుతూ, శ్రీ శర్మగారి సతీమణి శ్రీమతి విజయలక్ష్మి కామేశ్వరి తణుకులో గత 9 సంవత్సరాల నుండి బాబా ప్రేమిక సహవాస్ కార్యక్రమాలను సమర్థవంతంగా ఏర్పాటు చేసినారు, ఆమె చిన్నతనంలో తనతండ్రిగారు అయిన స్వర్గీయ జోశ్యుల వెంకటేశ్వరరావు అడ్వకేటు ద్వారా బాబా ఆలింగన అదృష్టం పొందిన ధన్యజీవి అని, 21.2.2008న (మాఘ పౌర్ణమినాడు) శ్రీ బాబాలో ఐక్యమైనారని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు.

బాబాచే ఆంధ్ర నెపోలియన్ అని పిలవబడిన దివ్యశ్రీ జోశ్యుల వెంకటేశ్వరరావు మరియు డా॥ శంకర శ్రీరామారావుగారి శత జయంతోత్సవాలను కూడా జరుపుకొంటున్నామని పేర్కొన్నారు. ఉ॥ 8.30 గంటలకు బాబా సప్తవర్ణ పతాకం ఆవిష్కర్ణతో మొదలయి సా॥ 5 గం॥లకు ప్రేమ విందుతో కార్యక్రమం పూర్తిఅయినది.

## చల్లపల్లిలో

16.11.2008 ఆదివారం ఉదయం 6 గంటలు నుండి సాయంత్రం 6 గంటల వరకు హరే మెహెర్ హరే మెహెర్ ఏకనామ కార్యక్రమము నిర్వహించడమైంది. ఇందులో కాకినాడ మల్లిక్ బృందం, గుంటూరు, కంకిపాడు, వుయ్యూరు, గుడ్లవల్లేరు, మచిలీపట్నం, గోదావరిఖని, విజయవాడ సెంటర్లవారు పాల్గొనిరి. అలాగే అదే రోజు సుమారు 750 మందిమి కలిసి కార్తీక సమారాధన ఏర్పాటు చేసితిమి. ఆ సాయంత్రము బి.హెచ్.కేశవరావుగారు ప్రసంగించిరి.

23.11.2008 ఆదివారం ఉదయం 6 గంటలకు సంకీర్తన ప్రారంభించి 6.30 గంటలకు పాదయాత్ర నిర్వహించినాము.

మచిలీపట్నం సెంటరు వాస్తవ్యులు శ్రీ తాడేపల్లి మెహెర్‌బాబా, శ్రీ బి. రామకృష్ణయ్య పాదయాత్ర విశిష్టత గురించి ప్రసంగించిరి. 7 గంటలకు ప్రార్థన చేసి అవతార్ మెహెర్‌బాబా చల్లపల్లి సెంటరు నుండి బయల్దేరి బాబా నామస్మరణతో చల్లపల్లి

పురవీధులలో పాదయాత్ర వివిధ సెంటర్లనుండి వచ్చిన ప్రేమికులతో కోలాహలముగా సుమారు 300 వందలమంది పాల్గొన్నారు.

ఇంత చక్కటి కార్యక్రమము మచిలీపట్నం సెంటరు వారు ఏర్పాటు చేశారు.

తాడేపల్లి మెహెర్‌బాబాగారి భార్య శ్రీమతి శ్యామలగారు లంకపల్లి గ్రామంలో కోలాటం వేసి అందరిని ఉత్సాహపరిచారు. మచిలీపట్నం సెంటరువారికి ముఖ్యంగా శ్రీ తాడేపల్లి మెహెర్‌బాబా కుటుంబ సభ్యులకు మా జై బాబాలు.

05.10.08 ఆదివారం జరిగిన కార్యక్రమము నందు పి.వి.రమణ రావు ప్రసంగించిరి. 09.10.2008 గురువారం విజయదశమి సందర్భంగా అవతార్ మెహెర్‌బాబా పాదుకల వార్షికోత్సవం అత్యంత వైభవముగా జరిపితిమి. సోదరులు శ్రీ యు.బాపిరాజుగారు, ఏలూరు ప్రసంగించిరి.

# వర్ని

నవంబర్ 16న వర్ని - నిజామాబాద్ జిల్లాలో బాబా ప్రేమికులు శ్రీ నాగరాజు- నూతన గృహ ప్రవేశం తన కుమారుడు చి॥ ఫణి- చి॥ల॥సౌ॥ సంధ్యతో వివాహం సందర్భంగా గొప్ప ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేశారు.

శ్రీ ఎ. జనార్ధన్, (నిజామాబాద్) ప్రేమిక సహవాస్‌ను నిర్వహించారు. వర్ని, కంకల్, సిరిసిల్ల, నిజామాబాద్, హైదరాబాద్‌ల నుండి బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ కె. పురుషోత్తమరావ్, శ్రీ గోవర్ధనరావ్, శ్రీ ఎన్. హనుమంతరావ్, శ్రీ లక్ష్మీనారాయణ (సిరిసిల్ల) శ్రీ ఆంజనేయులు, అవతార్ మెహెర్‌బాబా గురించి ఆయన సందేశాలపై విశేషంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా వెళ్ళిన శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ పి.యస్.కె.శర్మ, తదితరులు మెహెర్‌బాబా మౌనం, ప్రేమతత్వం గురించి ప్రసంగించారు.

“ఈ శరీరాన్ని ఎంతగా పెంచి, పోషించినా ఒక అద్దె ఇంట్లో వుంటూ, ఆ ఇంటికి చేసే సోయగాలు లాంటివే!! ఎప్పటికైనా అద్దె ఇల్లు- ఖాళీ చేయ్యాల్సిందే కదా!! జాతస్య మరణ ధృవం!! దేముడు తలిస్తే- శ్వాస వదిలి తీరాలి!! మరణం సిద్ధించేలోగానే, ఎవ్వరికీ అపకారం చేయక, ఎవ్వరినీ నొప్పించకుండా ప్రవర్తించాలి. తద్వారా దివ్యానందం అనే ఖజానాకు తాళం దొరుకుతుందని” మెహెర్‌బాబా సందేశంగా బి.రామక్రిష్ణయ్య పేర్కొన్నారని ‘మా ప్రతినిధి’ తెలియజేస్తున్నారు.

**- సంచారి**





# రాజమండ్రి సెంటర్‌కు నూతన భవనం

**- సంచారి**

రాజమండ్రి మెహెర్‌బాబా సెంటర్‌కు రెండు అంతస్థుల నూతన భవన ప్రారంభోత్సవం నవంబరు 30న ఎంతో వేడుకగా జరిగింది.

1950వ దశకంలో మెహెర్‌బాబా రెండు దఫాలుగా చేసిన ఆంధ్రా పర్యటనలో భాగంగా మెహెర్‌బాబా రాజమండ్రిలో బస చేశారు.

1954లో మెహెర్‌బాబా రాజమండ్రి పర్యటనలో భాగంగా రాత్రి పది గంటలనుండీ తెల్లవారు ఝామున దాకా- ఒక సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తన ప్రేమికులు- కార్యకర్తలుగా ఎలా పనిచేయాలనే అంశంపై అనేక విషయాలు స్పష్టంగా చెప్పారు. ఈ విషయమై తిరిగి మరెక్కడా అవతారుడు చర్చించిన దాఖలాలు లేవు. ఐతే, ఈ సమావేశంలో మెహెర్‌బాబా ఇచ్చిన సూచనలు - ఆదేశాలు కేవలం తెలుగువారికి మాత్రమేకాదు. యావత్తు ప్రపంచంలోవున్న బాబా ప్రేమికులందరికీ వర్తిస్తాయని అదొక చారిత్రాత్మక సంఘటనగా బాబా ప్రేమికులు పేర్కొంటారు.

ఇది జరిగి నాలుగు దశాబ్దాలు దాటింది. రాజమండ్రి సెంటర్ అధ్యక్షులు శ్రీ నారాయణరావుగారి ఆధ్వర్యంలో స్థానిక ప్రేమికులందరూ ఏకతాటిపై నిల్చి,అత్యంత సుందర సెంటర్ భవనం నిర్మించారు.

ఏది ఏమైనా, ఉభయగోదావరీ ప్రాంతాలకు ఆధ్యాత్మికంగా ఒక ప్రత్యేకత వుంది. అలాగే ఈ ప్రాంతీయులకు, వారి ఆచార వ్యవహారాలకు, సాంప్రదాయ పద్ధతులకూ ప్రత్యేక శైలీ విధానం వుంది. నదీతీరాలలో ఉండేవారు గొప్ప నాగరీకులని కదా మన శాస్త్రం చెప్తోంది.

కడు రమనీయంగా, ఎంతో వేడుకగా, ఘనంగా, వేలాది మంది బాబా ప్రేమిక, భక్తాదుల హంగామాల నడుమ, నవంబరు 30, ఆదివారం ఉదయం 7 నుండి రాత్రి 9 దాకా రాజమండ్రి సెంటర్ నూతన భవన ప్రాంగణంలో నిర్వహించిన తొలి ప్రేమిక సహవాస్- అవతారుని గజల్సు ఆలాపనలతో మృదుమధురంగా కొన్ని రోజులపాటు మరచిపోలేని రీతిలో జరిగింది.

ఆరోజు ఉదయం 9.30 ప్రాంతంలో శ్రీమతి& శ్రీ ముక్కు లక్ష్మీనారాయణ దంపతులు, యం.వి.ఆర్.కె.బాలాజీలతో సెంటర్ భవనాలను లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా, ఏనుగ గుమ్మాలవీధిలోని బాబా సెంటర్‌లో అవతారుని ప్రార్థనలు చేసి, అనంతరం అక్కడ్నుంచి నూతన సెంటర్ భవనాల వరకూ 3 కి.మీ. పొడవున నగర సంకీర్తనలతో చేరుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్లీడర్

డి.వి.కె.రమేష్ సప్తవర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. బాబా ప్రేమికులు శ్రీమతి అక్కయ్య గారు, శ్రీ కాకి సత్యం (మచిలీపట్నం), వెంకోబరావు (భైరమంగళ, బెంగుళూరు) వార్డ్ పార్క్స్ (మెహెరాబాద్), సెంటర్‌లోని పలు గదులను ప్రారంభించి బాబా ప్రేమికులందరి కోసం అంకితమిచ్చారు. ఉదయం10 గంటల నుండి ప్రారంభమైన సదస్సును బి.రామక్రిష్ణయ్య (హైదరాబాద్) నిర్వహించారు. కాగా, బాబా సందేశాలను - వారి వారి అనుభవాలు, అనుభూతుల ఆధారంగా - పలువురు ప్రేమికులు వరుసగా కె.హెచ్.కె.ప్రసాద్, టి.నాగేశ్వరావు, మహేష్‌కుమార్-కార్యదర్శి, వై.ఎస్.రావ్, వెంకోబరావ్, కోడూరి ప్రసాద్, డా॥ విజయసారథి, రామక్రిష్ణ మెహెర్, వార్డ్‌పాక్స్, మంత్రవాది శ్రీరామమూర్తి తదితరులు ప్రసంగించారు. అనంతరం

> సిద్దానంద భారతి 1953లో బాబాతో పాటు ఆంధ్రా పర్యటనలో పాల్గొన్నారు. ఆనాడు ఆయన భద్రాచల రాముని దర్శనం చేసుకుని రాజమండ్రికి వచ్చి మెహెర్‌బాబా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భద్రాచలాన్ని భక్తరామదాసు నిర్మించినట్లు రాజమండ్రిలో బాబాదాసు ఎవరైనా బాబా మందిర నిర్మాణం చేపట్టాలన్నారు. అదే నిజమైంది. గోదావరి నదీ పరివాహిక ప్రాంతంలోని అఖండ గోదావరిలాగా అవతారుని అఖండ ప్రేమ ఈ ప్రాంతంలో విరాజిల్లాలన్నారాయన. నేడు గోదావరికి పశ్చిమాన మెహెరస్థాన్, తూర్పున ఈ నూతన మెహెర్‌ధామం తెలుగు వారికి మెహెర్ ప్రేమ నిలయాలు. ఈ నిర్మాణంలో ప్రధాన పాత్రదారులు ఎందరో. పేరు పేరునా వారందరూ ధన్యులే!!

డా॥ నరేంద్ర ప్రసాద్ రూపొందించిన అవతారుని నవజీవనంపై 2009 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శ్రీ వెంకోబరావు ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఖరీదు రూ.30/-. కోఠి బాబా సెంటర్‌లో లభిస్తాయని శ్రీ ప్రసాద్ తెలిపారు.

**క్రొత్త పుస్తకాల ఆవిష్కరణ**

ఆకొండ శ్రీనివాస రాజారావ్ రాసిన **"ఆధ్యాత్మిక కథామృతం"** గ్రంధాన్ని, (ప్రచురణ - పి. సూర్యనారాయణశర్మ), అలాగే, **"అవతారుని స్పర్శచే పవిత్రమైన రాజమండ్రి"** - (ఈ పుస్తక సంకలన రచయిత తన పేరును గోప్యంగా ఉంచమన్నారు.) ఈ వేడుకలలో క్రొత్తగా ప్రచురించి విడుదల చేశారు.

**భజనలు-** శ్రీ సి.వై.చింతామణి, విజయనగరం, శ్రీ డి.శ్రీనివాసరావు బృందం, శ్రీకాకుళం, శ్రీ మల్లిక్ & పార్టీ, కాకినాడ, శ్రీ గోపీ& బృందం హైదరాబాద్ అవతారుని గీతాలు చక్కగా ఆలాపించారు.





ఈ సందర్భంగా కె.హెచ్.కె.ప్రసాద్ రాజమండ్రి సెంటర్‌కు అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టం తన తరపున అందజేస్తానని ప్రకటించారు.

80 సంవత్సరాల యువకుడు అన్నట్లు శ్రీ తిరుపతి శర్మ, (విశాఖ) తనదైన శైలిలో కంచులాంటి గళంతో బాబా భజనలు గానం చేసి సభికుల్ని రంజింపజేశారు. బాలల వర్గంలో మెహెర్ విహారి (12) కీ బోర్డుపై "ఎగురుతోంది మెహెరు పతాకం" పాటను, మెహెర్‌దీపిక చేసిన నృత్యం అందర్నీ ఆకర్షించాయి. మల్లిక్ బృందం 'నామ్‌ధున్ ఆరతితో' పి.ఎస్.ఆర్ బోస్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## ఎరుపు/ పచ్చని అడ్రస్సులు

- Subscription Dues వున్న పాఠకుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.

- అలాగే జీవిత సభ్యత్వం మొదటి దఫాగా రూ. 500/- మాత్రం చెల్లించిన వారి సంఖ్య నూరుకు పైగా చేరింది. వీరు తమ రెండవ విడత రూ.500/- ఫిబ్రవరి 09 లోగా పంపవలెనని మనవి.

- 2008 డిశంబర్, జనవరి సంచికలలో Subscription Dues గలవారికి ఎరుపురంగు అడ్రస్సు స్లిప్పులు, LB Group వారికి ఆకుపచ్చ అడ్రస్సు స్లిప్పులతో సంబంధిత పాఠకుల దృష్టిని ఆకర్షించేలా పంపుతున్నాం. దయచేసి పత్రికా యాజమాన్యంతో సహకరించగలరు. ఐనా, వార్షిక సభ్యత్వంపై ఎటువంటి కబురు అందనిపక్షంలో, స్పందించని పెద్దలకు, ఫిబ్రవరి 09 నుండి సంచికలు నిలుపుదలచేయాలని ప్రతిపాదించడమైనది!!

## హైదరాబాద్‌లో బాబా జన్మదినోత్సవాలు

నవంబర్ 14 నుండి ఫిబ్రవరి 25వరకు హైదరాబాద్‌లో బాబా జన్మదినోత్సవాలు జరుపుతున్నట్లు కార్యనిర్వహకులు శ్రీ అప్పారావు తెలిపారు. బాబా ప్రేమికులు తమ గృహాలలో సత్సంగ్ ఏర్పాటు చేయదలచుకునేవారు శ్రీ అప్పారావు ఫోన్-9347021925 ను సంప్రదించగలరు.

## విశాఖ ఆకాశవాణి

విశాఖ ఆకాశవాణిలో ఉ॥ 6.30 ని॥లకు **చింతన కార్యక్రమంలో**

శ్రీ సి.వై.చింతామణిగారి ప్రసంగం 2008 డిశంబర్ 20, 27, 29 తేదీలలో ప్రసారం చేస్తున్నట్లు బాబా ప్రేమికులు తెలిపారు. వీలైతే తప్పక ఆలకించగలరు.

# జీవిత సభ్యత్వం

## 2008 నవంబర్-డిశంబర్ నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | 00.11.2008 | కన్నయ్య. ఎస్.వి., ఖమ్మం | రు. 500.00 |
| 2. | 00.11.2008 | సంధ్య రత్నం, హైదరాబాద్ | రు. 500.00 |
| 3. | 00.11.2008 | పడాల రత్నకూమారి , గొల్లప్రోలు, తు.గో. | రు. 500.00 |
| 4. | 00.11.2008 | జి. వేణుగోపాల్, విజయవాడ | రు. 500.00 |
| 5. | 00.11.2008 | లింగ మెహెర్‌బాబాజీ, విజయవాడ | రు. 1000.00 |
| 6. | 00.11.2008 | బెహరా వెంకట్‌రావ్, పార్వతీపురం | రు. 500.00 |
| 7 | 00.11.2008 | కె.వి.దుర్గాప్రసాద్, విజయవాడ | రు. 1000.00 |
| 8 | 00.11.2008 | దాసరి గౌడ్, మంచిర్యాల | రు. 500.00 |
| 9 | 00.11.2008 | పి. మహేశ్వరరావు, చీపురుపల్లి | రు. 500.00 |
| 10 | 00.12.2008 | ఎ. నిర్మల, హైదరాబాద్ | రు. 500.00 |
| | | **మొత్తం** | **రు. 6,000.00** |

# S.M.S

యస్.యం.యస్. గ్రూపులో మీరూ సభ్యులుకండి!!

మెహెర్‌బాబా సమాచారం అందించండి!!

అలాగే, మెహెరుని సమాచారం అందుకోండి!

ఇందుకు మీరు చెయ్యాల్సిందల్లా కేవలం మీ మొబైల్ ఫోన్‌లో మెసెజ్ సెంటర్ కెళ్ళండి.

JOIN అని Capital letters లో రాసి Single Space ఇచ్చి JAIMEHERBABA అని Capital lettersలో ఎలాంటి Space లేకుండా రాయండి.

ఆ తర్వాత sent నొక్కి, Phone number ఇయ్యాల్సినచోట 567678 రాయండి.

అంతే, JAIMEHERBABA- SMS గ్రూపులో సభ్యత్వం మీకు లభించినట్లే.

ఇకపై మెహెర్‌బాబా సమాచారం - నిరంతరం మీకు అందుతుంటుంది.





## విజ్ఞప్తి

మీరు ఇటీవల చదివిన, బాబా సాహిత్యంలోని ఏదేని ఒకటి/రెండు అంశాలు మీకు నచ్చితే, ఆ అంశాలు బాబా ప్రేమికులందరికీ ఆసక్తికల్గించేదిలాగా వుంటే, ఆ సాహిత్యం ఇంగ్లీషులో వున్నాసరే- యధాతథంగా జిరాక్స్ ప్రతులు మాకు పంపండి!! మీ పేరున పలువురు పాఠకులకు అందజేసే ప్రయత్నం చేద్దాం!!

ఆ ప్రతులు మాకు పంపేముందు ఇంగ్లీషు మూలంకు సంబంధించిన సమాచారం క్లుప్తంగా తెలియజేయ్యాల్సింది. **- ఎడిటర్**

# మెహెర్ ప్రేమికుల మెగాడైరీ

మెహెర్‌ప్రేమికుల ఆంధ్రా మోగాడైరీ తయ్యారుచేయాలని సంకల్పించడమైందని బి.క్రిష్ణయ్య అన్నారు. కావున ప్రేమికులు దయతో తమ పూర్తి చిరునామాలను పోస్టుకార్డుపై రాసి బి. క్రిష్ణయ్య, ప్లాట్ నెం. 71, వాహినినగర్, సిఖ్ రోడ్, సికింద్రాబాద్, Ph: (R) : 27897163, cell: 9908210580. e-mail: krishna-budde@yahoo.co.in పంపవల్సింది.

**ఇందుకు ఆఖరి తేది 31.12.2008గా నిర్ణయించామని శ్రీ క్రిష్ణయ్య తెలిపారు.**

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు)
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. వార్షిక సభ్యత్వం రూ.100/-
4. మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది.

బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు. మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు.

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా,**
**యాప్రాల్, ప్లాట్ నెం.32, బాబాస్ హౌస్,**
**జె.జె. నగర్ కాలనీ,**
**సికింద్రాబాద్-500 087,**
**ఫోన్: 99595-53218.**